పాలిటెక్నిక్ కళాశాలలో స్పాట్ అడ్మిషన్లు

సుభాష్‌నగర్, ఆగస్టు 5 (ఆంధ్రజ్యోతి): నిజామాబాద్ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలోని మిగిలిన సీట్ల భర్తీకి ఈ నెల 8న స్పాట్ అడ్మిషన్లు నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ అనురాధ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. పాలిసెట్‌లో ఉత్తీర్ణులైన వారు, పాలిసెట్ రాయని వారు 10వ తరగతిలో ఉత్తీర్ణులైన విద్యార్థులు ఈనెల 7 వరకు దరఖాస్తు చేసుకోవాలన్నారు. మిగతా వివరాల కోసం 8328374160, 8142534491 నెంబర్లను సంప్రదించాలని ప్రిన్సిపాల్ కోరారు.



వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న అధికారులు
వీసీలో మాట్లాడుతున్న కలెక్టర్

భూభారతి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలి

- ఆర్‌డీవోలు ప్రతిరోజూ ఒక మండలాన్ని సందర్శించాలి
- గడువులోగా దరఖాస్తుల పరిశీలన పూర్తిచేయాలి
- సాదాబైనామాలను క్షుణ్ణంగా పరిశీలించాలి
- వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ వినయ్‌కృష్ణారెడ్డి

సుభాష్‌నగర్, ఆగస్టు 5 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో భూ భారతి దరఖాస్తులను వెంట వెంటనే పరిష్కరించాలని కలెక్టర్ వినయ్‌కృష్ణారెడ్డి ఆదేశించారు. మంగళవారం ఆయన కలెక్టరేట్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆర్‌డీవోలు, తహసీల్దార్లు, ఆర్‌ఐలు, సర్వేయర్లతో భూ భారతిపై సమీక్ష నిర్వహించారు. భూ భారతి రెవెన్యూ సదస్సులో వచ్చిన దరఖాస్తులపై ఒక్కో మండలం వారీగా తహసీల్దార్, ఇతర సిబ్బందితో సమీక్ష జరిపారు. వచ్చిన దరఖాస్తులలో ఆయా మాడ్యుల్స్‌లో ఎన్ని అర్జీలు పరిష్కరించారు, ఎన్ని పెండింగ్‌లో ఉన్నాయి, ఎంత మందికి నోటీసులు ఇచ్చారు తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఆర్‌డీవోలు ప్రతీరోజు ఒక మండలాన్ని సందర్శిస్తూ దరఖాస్తుల పరిష్కారానికి చేపడుతున్న చర్యలను పర్యవేక్షించాలని సూచించారు. నిర్ణీత గడువులోగా అన్ని దరఖాస్తులు పరిష్కారం అయ్యేలా చూడాలన్నారు. ఆమోదించిన దరఖాస్తులను 24గంటలలోపు ఆర్‌డీవోల ఆమోదం కోసం పంపించాలని తహసీల్దార్లకు ఆదేశించారు. రెవెన్యూ సదస్సులో వచ్చిన దరఖాస్తులతో పాటు మీసేవ కేంద్రాల ద్వారా ఆన్‌లైన్‌లో వచ్చిన భూభారతి అర్జీలను పరిష్కరించాలన్నారు. సాదాబైనామాకు సంబంధించిన అప్లికేషన్లను క్షుణ్ణంగా పరిశీలన జరపాలని కోరారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్ కిరణ్‌కుమార్, ఆర్‌డీవోలు, తహసీల్దారులు పాల్గొన్నారు.

నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు

- ఫ్రైడే-డ్రైడేను పక్కాగా అమలు చేయాలి
- ఇందిరమ్మ లబ్ధిదారులు ఇంటి నిర్మాణానికి ముందుకు రాకుంటే జాబితా నుంచి పేర్లను తొలగించాలి
- అధికారులతో కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి

8

ఓటరు జాబితా సిద్ధం



- వార్డుల వారీగా జాబితా విభజన
- గ్రామం యూనిట్‌గా జాబితా సిద్ధం చేసిన గ్రామ కార్యదర్శులు
- ఒక కుటుంబం ఓట్లన్నీ ఒకే వార్డులో
- జిల్లాలో 545 పంచాయతీలు, 5022 వార్డులు
- మొత్తం పోలింగ్ కేంద్రాలు 5053
- స్థానిక ఎన్నికల నిర్వహణకు ఏర్పాట్లు
- బ్యాలెట్ బాక్సులను సిద్ధం చేసిన జిల్లా అధికారులు
- పంచాయతీ ఎన్నికల నిర్వహణకు అధికారులు, సిబ్బందికి మొదటి విడత శిక్షణ పూర్తి



నిజామాబాద్, ఆగస్టు 5 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి): స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు జిల్లా యంత్రాంగం ఏర్పాట్లు చేస్తోంది. ఇప్పటికే గ్రామ పంచాయతీల వారీగా కొత్త ఓటర్ల జాబితా సిద్ధం కాగా గ్రామం యూనిట్‌గా ఓటర్ల జాబితాను గ్రామ కార్యదర్శులు సిద్ధం చేశారు. గత జనవరిలో ప్రకటించిన ఓటర్ల జాబితా ఆధారంగా వార్డుల వారిగా జాబితాను విభజించారు. ఒక కుటుంబం యొక్క ఓటలన్నీ ఒకే వార్డులో ఉండేలా అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. సెప్టెంబర్ 30లోగా స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని హైకోర్టు ఆదేశాలు నేపథ్యంలో జిల్లా యంత్రాంగం ఆ మేరకు ఏర్పాట్లు చేస్తోంది. ఇప్పటికే ఎంపీటీసీ, జడ్పీటీసీ స్థానాలను ప్రభుత్వం ఖరారు చేయగా గ్రామ పంచాయతీలు, వార్డుల జాబితాను సైతం జిల్లా అధికారులు సిద్ధం చేశారు. గ్రామ పంచాయతీల ఓటరు జాబితాను ఎంపీడీవో లాగిన్‌తో టీపోల్ సాఫ్ట్‌వేర్‌లో పొందుపరిచారు. జిల్లాలో మొత్తం 545 గ్రామ పంచాయతీలు ఉండగా 8లక్షల 51వేల 770 మంది ఓటర్లు ఉన్నారు. ఇందులో పురుష ఓటర్లు 3లక్షల 97వేల 140 మంది, మహిళ ఓటర్లు 4లక్షల 54వేల 613 మంది ఉన్నారు. ఇతరులు 17 మంది ఉన్నారు. ఎన్నికలలోగా కొత్త ఓటర్లు నమోదైతే అనుబంధ జాబితాలో నమోదు చేయనున్నారు. జిల్లాలో రెండు విడతల్లో పంచాయతీ ఎన్నికలు నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం ఏర్పాట్లు చేస్తోంది. జిల్లా వ్యాప్తంగా 545 గ్రామ పంచాయతీలు, 5022 వార్డులలో మొదటి విడత 281 గ్రామ పంచాయతీలు, 2510 వార్డులలో రెండో విడత 264 గ్రామ పంచాయతీలు, 2512 వార్డులలో ఎన్నికలు నిర్వహించేందుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు.

బ్యాలెట్ బాక్సులు, బ్యాలెట్ పత్రాలు సిద్ధం..

పంచాయతీ ఎన్నికల పోలింగ్ కావాల్సిన బ్యాలెట్ బాక్సులు జిల్లా అధికారులు సిద్ధం చేశారు. సోమవారం గుజరాత్ నుంచి 3440 బ్యాలెట్ బాక్సులు రాగా ఇదివరకే 3846 బాక్సులు జిల్లాలో ఉన్నాయి. సర్పంచ్ ఎన్నికలకు పెద్ద బాక్సులు, వార్డు సభ్యులకు చిన్న బ్యాలెట్ బాక్సులను సిద్ధం చేస్తున్నారు. జిల్లా కేంద్రం నుంచి మండలాలకు బ్యాలెట్ బాక్సులను తరలిస్తున్నారు. జిల్లాలో 2531 జంబో బాక్సులు, 1315 చిన్న బ్యాలెట్ బాక్సులను పంచాయతీ ఎన్నికలకు వినియోగించనున్నారు. మొదటి విడత ఎన్నికల

మిగతా 8వ పేజీలో...



మాట్లాడుతున్న ఎమ్మెల్యే ధన్‌పాల్

జనహిత పాదయాత్ర జనాలను దగాచేసే యాత్ర

- ప్రజలను మరోసారి మోసం చేయాలనే కాంగ్రెస్ యాత్ర
- అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్

సుభాష్‌నగర్, ఆగస్టు 5 (ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ చేపట్టిన జనహిత పాదయాత్ర జనాలను దగాచేసే యాత్ర అని అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ గుప్త అన్నారు. హైదరాబాద్‌లోని బీజేపీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ప్రజలను మరోసారి మోసం చేయాలనే కాంగ్రెస్ యాత్ర చేపట్టిందని, యాత్రలో జనాలు కరువై జనరహిత పాదయాత్రగా మారిందని ఎద్దేవా చేశారు. ప్రభుత్వం ఏర్పడిన నాటినుంచి నియోజకవర్గ అభివృద్ధికి ఒక్క రూపాయి కేటాయించలేదన్నారు. బీసీ కులగణనకు కేంద్రం అడ్డుపడుతుందని కాంగ్రెస్ మతిలేని మాటలు మాట్లాడుతుందని, స్థానిక సంస్థల ఎన్నికల కోసం కాంగ్రెస్ డ్రామాలు ఆడుతుందన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై జస్టిస్ పీసీ గోష్ కమిషన్ నివేదికలో కొత్తగా తేల్చింది ఏమీ లేదన్నారు. ఈ సమావేశంలో ప్రేమ్‌సాగర్ రాథోడ్, శ్రీకాంత్, జిల్లా నాయకులు లక్ష్మీనారాయణ, ప్రభాకర్, పవన్, ఆనంద్ పాల్గొన్నారు.

ముగిసిన తెలంగాణ ట్రాన్స్‌కో అంతర్ జిల్లాల హాకీ పోటీలు

- విజేతగా వరంగల్
- రన్నర్‌గా నిజామాబాద్ జట్లు
- విజేతలకు బహుమతులను అందజేసిన ఎస్ఈలు

7



మాట్లాడుతున్న ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ

పింఛన్ దారులను నమ్మించి మోసం చేశారు

- పింఛన్‌ల పెంపుపై ప్రభుత్వాన్ని ప్రశ్నించని మాజీ సీఎం కేసీఆర్
- వృద్ధులు, దివ్యాంగులను పట్టించుకోని సర్కార్
- పింఛన్ల పెంపు సాధనకు ఈ నెల13న హైదరాబాద్‌లో లక్షల మందితో మహాగర్జన
- ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ

ఆర్మూర్, ఆగస్టు 5 (ఆంధ్రజ్యోతి): అధికార, ప్రతిపక్ష పార్టీలు పింఛన్‌దారులను నమ్మించి మోసం చేశాయని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ అన్నారు. ఆర్మూర్ మున్సిపల్ పరిధి పెర్కిట్‌లోని మంగళవారం వికలాంగులు, వితంతువుల పింఛన్‌దారులు సన్నాహక సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మెనిఫెస్టోలో వికలాంగులకు రూ.6 వేలు, చేయూత పించన్‌లు రూ.4వేలు పెంచుతామని చెప్పి ఇరవై నెలలు గడుస్తున్నా పట్టించుకోవడం లేదన్నారు. ప్రతిపక్ష నాయకులు కేసీఆర్ పింఛన్ పెంపు విషయంలో ప్రభుత్వాన్ని ప్రశ్నించకుండా మౌనంగా ఉన్నారని, ఆయన కేవలం ఫామ్‌హౌజ్‌కే పరిమితం అయ్యారని అన్నారు. ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారంలోకి వస్తే వికలాంగులు, వృద్ధుల పింఛన్‌లు పెంచుతామని ఇచ్చిన హామీకి అనుగుణంగా పెంచారని గుర్తు చేశారు. రాష్ట్రంలో రైతు బంధు రూపంలో భూస్వాములకు ప్రజల సొమ్మును దోచిపెడుతున్న ప్రభుత్వం వికలాంగులు, వితంతువులు, వృద్ధులను నిర్లక్ష్యం చేస్తూ వారికి అన్యాయం చేస్తుందని విమర్శించారు. పింఛన్ల పెంపు సాధనకు ఈ నెల 13వ తేదీన హైదరాబాద్‌లో లక్షలాది మందితో మహాగర్జన సభ నిర్వహిస్తున్నామని జిల్లా వ్యాప్తంగా ఉన్న వికలాంగులు, వృద్ధులు, వితంతువులు, బీడీ, చేనేత కార్మికులు ఇతర పెన్షన్ దారులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షురాలు సుజాత సూర్యవంశీ, నాయకులు బీరప్ప, కుడాల స్వామి మాదిగ, సరికల పోశెట్టి, మైలారం బాలు, కనక ప్రమోద్, స్వామిదాస్ పాల్గొన్నారు.

నిజాంషుగర్స్ పునరుద్ధరణ ఉద్యమానికి మద్దతు ఇవ్వాలి..

- మందకృష్ణను కోరిన బోధన్ యువత

బోధన్, ఆగస్టు 5 (ఆంధ్రజ్యోతి): నిజాంషుగర్స్ ఫ్యాక్టరీ పునరుద్ధరణ ఉద్యమానికి మద్దతు ఇవ్వాలని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగను మంగళవారం బోధన్ యువత ఆర్మూర్ పట్టణంలో కలిసి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు అడ్లూరి శ్రీనివాస్ మాట్లాడుతూ.. నిజాంషుగర్స్ ఫ్యాక్టరీ మూతపడి ఏళ్లు గడవడంతో చెరుకు సాగు పరిస్థితి అగమ్యగోచరంగా మారిందన్నారు. ఫ్యాక్టరీని తెరిపిస్తామన్న అంశం ఇన్నాళ్లు రాజకీయ హామీగానే మిగిలిపోగా పునరుద్ధరిస్తామన్న కొత్త ప్రభుత్వ ప్రకటనతో ఆశలు చిగురించాయన్నారు. పరిశ్రమ తిరిగి తెరుచుకుంటే బోధన్ ప్రాంతం పూర్వ వైభవం సంతరించుకుంటుందని మందకృష్ణ మాదిగ దృష్టికి తీసుకెళ్లామన్నారు. ఈ కార్యక్రమంలో కార్మిక సంఘం నాయకులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి

కేసీఆర్‌ను అరెస్టు చేస్తే అగ్నిగుండమే

- ఘోష్ కమిషన్ రిపోర్ట్ కాంగ్రెస్ అవినీతి బయోపిక్‌లా ఉంది
- తెలంగాణను పచ్చగా చేసిన ప్రాజెక్టు కాళేశ్వరం
- మాజీ ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి

సుభాష్‌నగర్, ఆగస్టు 5 (ఆంధ్రజ్యోతి): కేసీఆర్‌ను అరెస్టు చేస్తే తెలంగాణ అగ్నిగుండంలా మారుతుందని మాజీ ఎమ్మెల్యే బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జీవన్‌రెడ్డి హెచ్చరించారు. జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో మంగళవారం హరీ‌ష్‌రావు ఇచ్చిన పవర్‌పాయింట్ ప్రజెంటేషన్‌ను ఎల్ఈడీ స్ర్కీన్‌పై బీఆర్ఎస్ నేతలు తిలకించారు. అనంతరం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. హరీష్ రావు పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా కాళేశ్వరం ప్రాజెక్టుపై కాంగ్రెస్, బీజేపీలు సృష్టించిన అపోహలు పటాపంచలు అయ్యాయని తెలిపారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై జస్టిస్ పీసీ ఘోష్ ఇచ్చిన బోగస్

మిగతా 8వ పేజీలో...



మాట్లాడుతున్న విశారదన్ మహారాజ్, చిత్రంలో రిటైర్డ్ ఐఏఎస్ అధికారి చిరంజీవులు

సీఎం రేవంత్‌రెడ్డిది బీసీ వాదం కాదు.. బీసీ జూదం

- రాష్ట్రంలో బీసీ, ఎస్సీ, ఎస్టీల రాజ్యం కోసం జేఏసీ
- బీసీ, ఎస్సీ, ఎస్టీల రైట్స్ జేఏసీ కన్వీనర్ విశారదన్ మహారాజ్

సుభాష్‌నగర్, ఆగస్టు 5 (ఆంధ్రజ్యోతి): రేవంత్‌రెడ్డిది బీసీ వాదం కాదని, బీసీ జూదం అని బీసీ, ఎస్సీ, ఎస్టీల రైట్స్ జేఏసీ కన్వీనర్ విశారదన్ మహారాజ్ అన్నారు. జిల్లా కేంద్రంలోని ఓ ప్రైవేటు హోటల్‌లో బీసీ, ఎస్సీ, ఎస్టీల రైట్స్ జేఏసీ ఆవిర్భావ సభ మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీసీ, ఎస్సీ, ఎస్టీల రైట్స్ జేఏసీ కన్వీనర్ విశారదన్ మహారాజ్ హాజరై మాట్లాడారు. తెలంగాణలో సామాజిక న్యాయం రాజ్యాధికార సాధన కోసం బీసీ, ఎస్సీ, ఎస్టీల రైట్స్ జేఏసీ పనిచేస్తుందని అన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని సాధించడానికి రెడ్డి, వెలమ భూస్వాములు జేఏసీగా ఏర్పడి బీసీ, ఎస్సీ, ఎస్టీలను బలిపీఠం ఎక్కించి తెలంగాణ రాజ్యాన్ని సాధించుకున్నారని అన్నారు. అదే తెలంగాణను ప్రస్తుతం రెడ్డి, వెలమలే పాలిస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీకి ఢిల్లీకి రైలు వేయడం కాదు ఆ పార్టీ రైలు కింద పడాలని విశారదన్ మహారాజ్ అన్నారు. అనంతరం రిటైర్డ్ ఐఏఎస్ చిరంజీవులు మాట్లాడుతూ 42 శాతం బీసీ రిజర్వేషన్లను 9వ షెడ్యూల్‌లో పెట్టి పార్లమెంట్‌లో చట్టం చేయాలని డిమాండ్ చేశారు. ఈ సభలో ప్రొఫెసర్ కుమారస్వామి, దాసోజు లలిత, వివిధ కుల సంఘాలు, జేఏసీ రాష్ట్ర కోకన్వీనర్లు వినోద్ యాదవ్, రాఘవేంద్ర ముదిరాజ్, సుమన్, ప్రేమ్‌కుమార్, మహిపాల్, మంజుల యాదవ్, రామాగౌడ్, శ్రీనివాస్ గౌడ్, రాజేశ్వర్, బుస్స శంకర్, సాగర్‌చారి, మహిపాల్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా జెండా బాలాజి జాతర

- సర్వసమాజ్ ప్రజా ఐక్యసమితి ఆధ్వర్యంలో ఉత్సవాలు
- ఆర్మూర్ పట్టణ, పరిసర ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో తరలివచ్చిన భక్తులు
- ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే పైడి రాకేష్‌రెడ్డి

7



జాతరలో పూజా సామగ్రి కొనుగోలు చేస్తున్న మహిళలు

కొనసాగుతున్న ఉపాధ్యాయుల పదోన్నతుల ప్రక్రియ



- జీహెచ్‌ఎం జాబితాలో 55 అభ్యంతరాలు
- నేడు జీహెచ్‌ఎంల వెబ్ ఆప్షన్



నిజామాబాద్, ఆగస్టు 5 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి): జిల్లాలో ఉపాధ్యాయుల పదోన్నతుల ప్రక్రియ కొనసాగుతోంది. ఈ మేరకు జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో ఇప్పటికే పదోన్నతులకు సంబంధించిన ఉపాధ్యాయుల ధ్రువపత్రాల పరిశీలన పూర్తికాగా సీనియారిటీ జాబితాను విద్యాశాఖ కార్యాలయంలో ప్రదర్శించారు. సీనియారిటీ జాబితాపై 55 అభ్యంతరాలు వచ్చాయి. స్కూల్ అసిస్టెంట్లకు జీహెచ్‌ఎంలుగా పదోన్నతి కల్పించే విషయమై ఆర్‌జేడీ పరిధిలో నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుంది. జిల్లాలో జీహెచ్‌ఎం ఖాళీలు 50 ఉన్నట్లు జిల్లా విద్యాశాఖ అధికారులు జాబితాను సిద్ధం చేశారు. ఈ మేరకు బుధవారం జీహెచ్‌ఎంలకు వెబ్ ఆప్షన్లు నిర్వహించనున్నారు. ఈనెల 8, 9 తేదీలలో ఎస్‌జీటీల తుది జాబితా ఆ తర్వాత అభ్యంతరాల స్వీకరణ, ఆతర్వాత వెబ్ ఆప్షన్లు ఇవ్వనున్నారు. ఈనెల 12లోగా పదోన్నతుల ప్రక్రియను పూర్తి చేయనున్నారు. ఏ విభాగంలో ఎన్ని ఖాళీలు ఉన్నాయనే విషయం ఇంకా స్పష్టత రాలేదు. జిల్లాలో 140 ఖాళీ లు ఉన్నట్లు విద్యాశాఖ అధికారులు చెబుతున్నారు. వాటిని పదోన్నతుల ద్వారా భర్తీ చేయనున్నారు. స్కూల్ అసిస్టెంట్, ఎస్‌జీటీ పండిత్‌లకు సంబంధించి ఖాళీలను పరిగణలోకి తీసుకొని భర్తీ చేయనున్నారు. ఒక్కో పోస్టుకు ముగ్గురు చొప్పున ధ్రువపత్రాల పరిశీలన చేపట్టారు. ఈనెల 2న ఖాళీల ప్రదర్శన చేపట్టగా 3వ తేదీ అభ్యంతరాల స్వీకరణ, 4, 5 తేదీలలో సీనియారిటీ జాబితా, తుది జాబితాను విడుదల చేశారు. 6వ తేదీ వెబ్ ఆప్షన్లు, ఎడిటింగ్‌కు అవకాశం ఇవ్వనున్నారు. 7న పదోన్నతులకు సంబంధించిన ఆర్డర్‌లను ఇవ్వనున్నారు. 8, 9 తేదీలలో ఎస్‌జీటీలకు సంబంధించిన ఖాళీల ప్రదర్శన, 10వ తేదీ వెబ్ ఆప్షన్‌లు, ఎడిటింగ్, 11న పదోన్నతుల ఆర్డర్స్ ఇచ్చేందుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు.

ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్‌గా ఆరతి

డిచ్‌పల్లి, ఆగస్టు 5 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ వర్సిటీ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్‌గా కంప్యూటర్ సైన్స్ ప్రొఫెసర్ సీహెచ్ ఆరతిని నియమిస్తూ వైస్ చాన్స్‌లర్ ప్రొఫెసర్ యాదగిరిరావు ఆదేశాలు జారీ చేశారు. ఈ మేరకు రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఎం. యాదగిరి నియామకపు ఉత్తర్వులు అందించారు. అనంతరం రిజిస్ట్రార్ మాట్లాడుతూ.. గతంలో ప్రొఫెసర్ ఆరతి విశ్వవిద్యాలయంలో అనేక అడ్మినిస్ట్రేటివ్, అకాడమిక్ పదవులను సమర్థవంతంగా నిర్వహించి అధికారుల మన్ననలు పొందారని తెలిపారు. ప్రొఫెసర్ సీహెచ్ ఆరతి మాట్లాడుతూ.. బోధన బోధనేతర సిబ్బందిని, అధికారులను సమన్వయ పరుచుకుంటూ విశ్వవిద్యాలయ నూతన ఇంజనీరింగ్ కళాశాల అభివృద్ధికి అంకిత భావంతో కృషిచేస్తానని అన్నారు.

వరిసాగులో మెలకువలు పాటించాలి: ఏవో



అక్లూర్‌లో వరిపంటను పరిశీలిస్తున్న ఏవో శ్రుతి

వేల్పూర్, ఆగస్టు 5 (ఆంధ్రజ్యోతి): వరిసాగులో మెలకువలు, జాగ్రత్తలను రైతులు తప్పనిసరి పాటించాలని మండల వ్యవసాయాధికారిణి శృతి రైతులకు సూచించారు. మంగళవారం వేల్పూర్ మండలం అక్లూర్ గ్రామంలో ప్రతీ గ్రామానికి నాణ్యమైన విత్తనం పథకం కింద ఈ సీజన్‌లో ఎడ్మాల సురేందర్ సాగుచేసిన ఆర్‌డీఆర్ -1200 రకం వరిక్షేత్రంను ఆమె సందర్శించి వరి పంటను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వరిసాగులో అధిక దిగుబడులు పొందాలంటే మెలకువలు, జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. సాగురీతిని ఆదా చేయుట కోసం వరిలోని తడి పొడి సాగువిదానం పై రైతులకు అవగాహన కల్పించారు. ఈ సాగు పద్ధతిని మండలంలోని అన్ని గ్రామాల రైతులందరు పాటించి సాగునీటిని వృధాకాకుండా చేసుకోవాలని సూచించారు. వరిలో కలుపు తొలగించుకున్న తర్వాత పొట్టదశ వరకు ఉన్న సమయంలో ఎక్కువ నీరు అవసరం ఉండదన్నారు. అందుకు తడిపొడి విదానాన్ని పాటించాలన్నారు. ఈ కార్యక్ర మంలో ఏఈవో సాయిరాం రాజ్, సుస్థిర వ్యవసాయ మండల కోఆర్డినేటర్ చింత శ్రీనివాస్, హరీష్, గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను ఇంటింటికీ తీసుకెళ్తాం

● జాతీయ పసుపు బోర్డు చైర్మన్ పల్లె గంగారెడ్డి

రెంజల్,ఆగస్టు5(ఆంధ్రజ్యోతి): కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రతి ఇంటింటికి తీసుకెళ్తామని జాతీయ పసుపు బోర్డు చైర్మన్ పల్లె గంగారెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని నీలా, రెంజల్, దూపల్లి గ్రామాలలో ఎంపీ అరవింద్ నిధులతో మంజూరైన హనుమాన్ వ్యామయ శాల, కమ్యూనిటీ హాల్ భవనాలకు బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మోహన్ రెడ్డి, మేడపాటి ప్రకాష్ రెడ్డిలతో కలిసి భూమిపూజ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం గత 11సంవత్సరాలుగా కేంద్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిందన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం కేంద్ర పథకాలను ప్రజలకు అందించలేదన్నారు. గత ప్రభుత్వాల వైఫల్యాలతో సంక్షేమ పథకాలను గడప గడపకు అందలేకపోయ్యాయని అన్నారు. కేంద్రం నుండి వచ్చే నిధులను రాష్ట్ర ప్రభుత్వాలు సేకరించి ప్రజలకు సంక్షేమ పథకాలను అందించాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వాలపై ఉంటుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వాలు నిమ్మకు నిరెత్తనట్లు వ్యవహరించడంతో సంక్షేమ పథకాలు ప్రజలకు అందుకుండా పోతున్నాయన్నారు. నరేంద్ర మోడీ ప్రజల కోసం ఎన్నో సంక్షేమ ప థకాలను అమలు చేస్తున్నారని వాటిని ప్రతి ఇంటింటికి చేరవేయాల్సిన బాధ్యత బీజేపీ కార్యకర్తలపై ఉందన్నారు. 73, 74 రాజ్యాంగ సవరణ ప్రకారం ఆరు నెలల్లో ఎలక్షన్‌లు పెట్టకపోతే కేంద్రం నిధులు రావాల్సి తెలిసి ఎన్నికలు నిర్వహించడం లేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి దమ్ము ధైర్యం ఉంటే ఎలక్షన్‌లు నిర్వహించాలన్నారు. భారత్‌ను విశ్వగురువుగా చేసిన ఘనత నరేంద్ర మోడీకే దక్కుతుందన్నారు. ప్రపంచ దేశాలు భారత్ వైపు చూస్తున్నాయని అన్నారు. అనంతరం ఇంటింటికి బీజేపీ ఇంటింటికి బూత్ అధ్యక్షులు కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఇంటింటికి బీజేపీ కార్యక్రమంలో భాగంగా బీజేపీ ప్రవేశపెట్టిన పథకాలను ప్రతి ఇంటింటికి చేరుస్తామని అన్నారు. రాష్ట్ర ప్రబుత్వాలు కేంద్రం వెచ్చించిన నిధులను రాష్ట్రాలకు ఉపయోగించుకుని సంక్షేమ నిధులను ప్రజలకు అందించాలన్నారు. ఆయన వెంట బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మోహన్ రెడ్డి, మేడపాటి ప్రకాష్‌రెడ్డి, పార్టీ మండల అధ్యక్షులు యోగేష్, మాజీ మండల అధ్యక్షులు మేకసంతోష్,ముక్కరాజు, కిషోర్, మాజీ ఎంపీపీలోలపు రజిని,బీజేపీ ప్రధానకార్యదర్శి ప్రసాద్,ఈర్లరాజు,బీజేపీనాయకులు పాల్గొన్నారు.



నీలాలో భూమిపూజ చేస్తున్న పల్లె గంగారెడ్డి

నవీపేట: మండలంలోని అబ్బాపూర్(ఎం)లో మంగళవారం ఇంటింటికి బీజేపీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో గడప గడపకు వెళ్లి కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ అభివృద్ధి పనులు సంక్షేమ పథకాల గురించి గ్రామస్తులకు వివరించారు. ఈ కార్యక్రమంలో పసుపు బోర్డు చైర్మన్ పల్లె గంగారెడ్డి, స్థానిక సంస్థల ఎన్నికల జిల్లా కన్వీనర్ వీ.మోహన్ రెడ్డి, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేడపాటి ప్రకాష్‌రెడ్డి, బీజేపీ మండల అధ్యక్షులు నరిన్, శ్రీధర్, ఆనంద్, రాజేందర్ గౌడ్, శ్రీకాంత్, శ్రీనివాస్ గౌడ్, భూషణ్,భాను, రాధతదితరులు పాల్గొన్నారు.



అబ్బాపూర్(ఎం)లో..

కోటగిరి: కోటగిరి మండల కేంద్రంలో బీజేపీ నాయకులు మంగళవారం బూత్ సంపర్క్ అభ్యాస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. మండల కేంద్రంలోని బూత్ నెంబర్ 43, 44లో కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న పథకాలపై ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు శ్రీనివాస్ రెడ్డి, మోహన్ రావు, శ్యామల, నవీన్, మహేష్, శ్రీనివాస్, శ్యామ్, సాయిలు, శ్రీను పాల్గొన్నారు.

అభివృద్ధి పనుల పరిశీలన



చెరువు వద్ద పనులను పరిశీలిస్తున్న మున్సిపల్ కమిషనర్

ఆర్మూర్‌టౌన్, ఆగస్టు 5(ఆంధ్రజ్యోతి): పట్టణంలోని గూండ్ల చెరువు వద్ద జరు గుతున్న అభివృద్ధి పనులను మున్సిపల్ కమిషనర్ రాజు పరిశీలించారు. నాణ్యతతో కూడిన పనులను చేపట్టి వేగవంతం చేయాలని గణేష్ నిమజ్జనం కోసం ర్యాంపు ఏర్పాటు చేయాలని కాంట్రాక్టర్‌కు ఆయన సూచించారు. అలాగే మామిడిపల్లిలోని బస్తీ ఆసుపత్రిని సందర్శించి మందుల వివరాలను మెడికల్ ఆఫీసర్‌ను అడిగి తెలుసుకు న్నారు.పట్టణంలో ఉన్న మున్సిపల్ కాంప్లెక్స్‌లను పరిశీలించి అద్దె బకాయిలు ఉన్న లీజ్ దారులకు నోటీసులను అందజేశారు. నిర్ణీత కాలవ్యవధిలో అద్దెను చెల్లించకుంటే సీజ్‌చేస్తామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ శేఖర్, పబ్లిక్ హెల్త్ అధికారులు, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

క్రైం సమాచారం

ప్రమాదవశాత్తు చెరువులో మునిగి వృద్ధుడి మృతి

లింగంపేట,ఆగస్టు 5(ఆంధ్రజ్యోతి):లింగంపేట మండలంలోని పర్మల్ల ఆగం చెరువులో ప్రమాదవశాత్తు చెరువులో మునిగి అయ్యపల్లితండాకు చెందిన దేవాసోత్ రాములు(62) మృతి చెందినట్లు ఎస్సై దీపక్‌కుమార్ తెలిపారు. రాములు తన భార్య పశువులను మేపడానికి ఆగపల్లి శివారుకు వెళారు. పర్మల్ల ఆగం చెరువులోకి పశువులు దిగడంతో వాటిని బయటకు కొట్టుకురావడానికి రాములు చెరువులోకి వెళ్లగా అతనికి ఈతరాకపోవడం తో చెరువులో ఉపాధి హామీ పనుల్లోను, మిషన్‌కాకతీయ పనుల్లోను తీసిన గుంతలోపడి మృతిచెందినట్లు మృతుని భార్య ఫిర్యాదు మేరకుకేసునమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

డ్రంకెన్ డ్రైవ్‌లో ఇద్దరికి జైలు

నవీపేట,ఆగస్టు5(ఆంధ్రజ్యోతి):నవీపేట పోలీస్ స్టేషన్ పరిధిలో ఇటీవల మద్యం తాగి ద్విచక్ర వాహనాలు నడిపిన మండలంలోని జన్నేపల్లికి ప్రశాంత్, నాందేడ్‌కు చెందిన మహేష్ గోవింద్ రావులను మంగళవారం కోర్టులో హాజరుపర్చగా స్పెషల్ జ్యుడిషియల్ సెకండ్ క్లాస్ న్యాయాధికారి నూర్జహాన్ బేగం ఒక్కొక్కరికి నాలుగు రోజుల చొప్పున జైలుశిక్ష విధించారని ఎస్సై వినయ్ తెలిపారు. మద్యం తాగి వాహనాలు నడపడం చట్టరీత్యా నేరమని ఎస్సైపేర్కొన్నారు.

పోసానిపేట్‌లో ఇసుక ట్రాక్టర్ల పట్టివేత:ఎస్సై

రామారెడ్డి, ఆగస్టు 5 (ఆంధ్రజ్యోతి): రామారెడ్డి పోలీస్‌స్టేషన్ పరిధిలోని పోసానిపేట్ గ్రామ స్టేజీ వద్ద అనుమతి లేకుండా తరలిస్తున్న ఇటుక ట్రాక్టర్లను పట్టుకున్నట్లు రామారెడ్డి ఎస్సై లావణ్య పేర్కొన్నారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. పోసానిపేట్ గ్రామానికి చెందిన తంకరి రాజేందర్, తంకరి నారాయణ ఇటుక ట్రాక్టర్లను పట్టుకున్నట్లు ఎస్సై లావణ్య తెలిపారు. అక్రమంగా అనుమతి లేకుండా ఇటుక ట్రాక్టర్ల ద్వారా ప్రజలకు అమ్ముకున్నారని ఫిర్యాదు పోసానిపేట్ గ్రామశివారులో గల గోకుల్ తండా గ్రామస్టేజీ వద్ద సాయంత్రం ఇసుకట్రాక్టర్లను పట్టుకుని కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సైలావణ్య వివరించారు.

ఒకరికి జైలు శిక్ష

ముప్కాల్,ఆగస్టు 5(ఆంధ్రజ్యోతి):బాల్కొండ పోలీసు స్టేషన్ పరిధిలో చోరీలో పట్టుబడ్డ వ్యక్తికి ఒకసంవత్సరం జైలుశిక్షతో పాటు రూ.రెండువేల జరిమాన విధించినట్లు ఎస్సై శైలేందర్ మంగళవారం ఒకప్రకటనలో తెలిపారు.గత సంవత్సరం బాల్కొండ మండలంలోని కిసాన్‌నగర్ గ్రామంలో ఒక వైన్స్‌లో షెటర్ పగులగొట్టి రూ.14వేల నగదు,కొన్ని మందుబాటళ్లను దొంగిలించిన కేసులో పట్టుబడ్డ నిర్మల్ మండలానికి చెందిన నట్ట పోశెట్టి ప్రథమ శ్రేణిన్యాయాధికారి నెల్లిసరళరాణి ఒకసంవత్సరం జైలు, రూ.రెండు వేల జరిమాన విధిస్తు తీర్పు వెల్లడించారని ఎస్సై శైలేందర్ తెలిపారు.

పేకాట రాయుళ్లకు జరిమానా

కోటగిరి,ఆగస్టు5(ఆంధ్రజ్యోతి): మండలంలోని ఎత్తొండలో పేకాట ఆడుతూ పట్టుబడ్డ 14మంది జూదరులకు బోధన్ సెకండ్ క్లాస్ న్యాయాధికారి శేషతల్ప సాయి ఒక్కొక్కరికి రూ.రెండు వేల చొప్పున రూ.28వేల జరిమాన విధించినట్లు ఎస్సై సునీల్ తెలిపారు. గత నెల 17వ తేదీన ఎత్తొండ గ్రామంలో ఓ రైస్‌మిల్ వెనుక పేకాట ఆడుతున్నారన్న సమాచారం మేరకు దాడులు చేసి జూదర్లను పట్టుకుని కోర్టులో హాజరుపర్చామన్నారు. నిందితులకు రూ.రెండు వేల చొప్పున జరిమాన విధించారని ఆయన తెలిపారు.

పాముకాటుతో మహిళా మృతి

మహమ్మద్‌నగర్,ఆగస్టు5 (ఆంధ్రజ్యోతి):పాముకాటుతో మహిళామృతి చెందిన సంఘటన మహమ్మద్‌నగర్ మండ లంలోని పిప్పిరెడ్డిపల్లి తండాలో చోటుచేసుకుంది. మండ లంలోని హసన్‌పల్లి గ్రామపంచాయతీ పరిధిలోని పిప్పి రెడ్డితండాకు చెందిన మమత (28)రోజు మాదిరిగానే తం డాలోని పంట పొలంలో కలుపు తీస్తుండగా పాము కాటు వేసింది. పాము కాటు వేయగానే లబోదిబోమంటూ పక్క నే ఉన్న వారికి సమాచారం అందించింది. దీంతో వెంటనే ఆమెను చికిత్స నిమిత్తం ఎల్లారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా చికిత్స నిర్వహిస్తున్న సమయంలో మృతి చెందినట్లు తండావాసులు తెలిపారు. మృతురాలికి కుమార్తె,కుమారుడు ఉన్నారు.

కులం పేరుతో దూషించిన వ్యక్తికి జైలు

నిజామాబాద్ లీగల్, ఆగస్టు 5 (ఆంధ్రజ్యోతి): కులం పేరుతో దూషించిన వ్యక్తికి సంవత్సతరంపాటు జైలుశిక్ష విధిస్తూ ఎస్సీఎస్టీ కోర్టు న్యాయాధికారి శ్రీనివాస్ మంగళవారం తీర్పు చెప్పారు. వివరాల్లోకి వెళితే... 24 డిసెంబర్ 2020 రోజున తన కొడుకును కులం పేరుతో దూషించి, దాడిచేశాడని మిర్చి కంపౌండ్‌కు చెందిన దుర్గయ్య ఒకటోటౌన్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా, ఫిర్యాదును స్వీకరించిన పోలీసులు క్రాంతికుమార్‌పై కేసు నమోదు చేసి సాక్షాధారాలతో కోర్టులో దాఖలు చేయగా, పోలీసు వారి తరఫున పీపీ బట్టు వసంత్ వాదనలు వినిపించగా, విచారణ అనంతరం కాంత్రి కుమార్‌కు ఒక సంవత్సరం జైలుశిక్షతోపాటు రూ.2400 జరిమానా విధిస్తూ తీర్పు చెప్పారు.

సైబర్ క్రైమ్‌లో డబ్బుల రికవరీ

కోటగిరి,ఆగస్టు5(ఆంధ్రజ్యోతి):సైబర్‌క్రైమ్‌లో డబ్బులు పోగొట్టుకున్న వ్యక్తికి రూ.5వేల రికవరీ అయినట్లు కోటగిరి ఎస్సై సునీల్ తెలిపారు.ఈ ఏడాది ఏప్రిల్ 3వ తేదీన కోటగిరి గ్రామానికి పాకల నడిపి సాయిలు అనే వ్యక్తికి అనుమానాస్పద లింక్ మెసేజ్ వచ్చింది. మెసేజ్‌ను అతను ఓపెన్ చేయగా సైబర్ నేరగాళ్లు అతని సిమ్‌ట్రాప్ చేసి అతనికి వచ్చే మెసేజ్‌లను వేరే నెంబర్‌కు వెళ్లేలా చేసి బ్యాంక్ అకౌంట్ నుంచి డబ్బులు ట్రాన్స్‌ఫార్మర్ చేయించుకున్నారన్నారు. ఈవిషయమై తమకు ఫిర్యాదు చేయగా సైబర్ క్రైమ్ పోర్టల్ ద్వారా రూ.5వేల రికవరీ చేశామన్నారు.ఈసందర్భంగా ఎస్సై సునీల్ మాట్లాడుతూ లింక్‌లను, అనుమానాస్పద అప్లికేషన్‌లను ఇన్‌స్టాల్ చేసుకోవద్దన్నారు. ఎవరైనా డబ్బులు పోగొట్టుకున్నట్లయితే 1930కి కాల్ చేయాలని సూచించారు.

ఇసుక డంప్‌ల సీజ్

కోటగిరి,ఆగస్టు5(ఆంధ్రజ్యోతి): పొతంగల్ మండలంలో అక్రమంగా నిల్వ చేసిన ఇసుక డంప్‌లను సీజ్ చేసినట్లు తహసీల్దార్ గంగాధర్ తెలిపారు. మండలంలోని పొతంగల్, కొడిచర్ల గ్రామాలలో ఇసుక అక్రమ డంప్‌లను సోమవారం రాత్రి గుర్తించి సీజ్ చేశామన్నారు. సుమారు 30ట్రాక్టర్ల ఇసుక డంప్‌లను సీజ్ చేసి ఇందిరమ్మ ఇళ్లకు కేటాయించామన్నారు. ఇసుకను అక్రమంగా రవాణా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

32క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టివేత

» బొలెరో వాహనం సీజ్ కేసు నమోదు



రేషన్ బియ్యాన్ని పట్టుకున్న పోలీసులు

గాంధారి,ఆగస్టు 5(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం పేదలకు అందిస్తున్న రేషన్ బియ్యాన్ని ఇరత రాష్ట్రాలకు తరలిస్తుండగా గాంధారి ఎస్సై ఆంజనేయులుమండలంలోని గౌరారం గ్రామ సమీపంలో మంగళవారం పట్టుకున్నారు. ఎస్సైతెలిపిన వివరాల ప్రకారం తాడ్కోల్ గ్రామానికి చెందిన అందె మనోహర్ వివిధ గ్రామాల నుండి రేషన్ బియ్యం కొనుగోలు చేసి వేరే రాష్ట్రాలకు తరలించి విక్రయిస్తున్నాడు. దినిలో భాగంగా వివిధ గ్రామాల్లో సేకరించిన 32 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని వేరే రాష్ట్రానికి బొలేరో వాహనంలో తరలిస్తుండగా పట్టుకోవడం జరిగిందన్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని మనోహర్‌తో పాటుగా బొలేరో వాహన డ్రైవర్ మహ్మద్ ఉమేర్‌ను అదుపులోకి తీసుకుని వాహనాన్ని సీజ్ చేయడం జరిగిందన్నారు. మండలంలో ఎవరైనా ప్రభుత్వం అందజేస్తున్న ఉచిత రేషన్ బియ్యాన్ని అక్రమంగా తరలిస్తే కఠినచర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.

గ్రంథాలయ పనుల పరిశీలన



గ్రంథాలయ భవన పనులను పరిశీలిస్తున్న గ్రంథాలయ చైర్మన్

రెంజల్,ఆగస్టు5(ఆంధ్రజ్యోతి): రెంజల్ మండల కేంద్రంలో నూతనంగా నిర్మిస్తున్న గ్రంథాలయం నిర్మాణ పనులను మంగళవారం గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతిరెడ్డి రాజిరెడ్డి పరిశీలించారు. నాణ్యత ప్రమాణాలతో నిర్మాణ పనులను చేపట్టాలని, త్వరితగతిన పనులను పూర్తి చేయాలని కాంట్రాక్టర్‌కు సూచించారు. గ్రంథాలయ భవనానికి ఇనుప తలుపులను బిగించడంతో వాటిని తొలగించి వేరే తలుపులను బిగించాలని కాంట్రాక్టర్‌కు సూచించారు. జిల్లాలో 24గ్రంథాలయాలు ఉంటే వాటిలో ఏ ఒక్కదారికి కూడా ఇనుప తలుపులు లేవని వాటిని తొలగించి వేరే వాటిని ఏర్పాటు చేయాలని సూచించారు. త్వరితగతిన భవనాన్ని పూర్తి చేస్తే గ్రంథాలయ పాఠకులకు మెరుగైన సదుపాయల కోసం ఉపయోగించుకోవచ్చని అన్నారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మొబిన్ ఖాన్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు సాయిబాబా గౌడ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కుర్మె శ్రీను, మాజీ సర్పంచ్ జావీదోద్దీన్, బోగిడి రవికుమార్, సాయాగౌడ్, అసాని అనిల్, డైరీ సాయిలు, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

మట్లయ్య ఫారం తండాలో తీజ్ పండుగ



తీజ్ పండుగ నిర్వహిస్తున్న దృశ్యం

నవీపేట,ఆగస్టు5(ఆంధ్రజ్యోతి): మండలంలోని మట్లయ్య ఫారం తండాలో మంగళవారం సాయంత్రం తీజ్ పండుగను ఘనంగా నిర్వహించారు. 9రోజుల పాటు నిష్ఠతో పెంచిన గోధుమ మొలకల బుట్టలను బాలికలు, యువతులు తలపై పెట్టుకుని స్థానిక చెరువులో నిమజ్జనం చేశారు. అంతకు ముందు జగదాంబ ఆలయం, సేవాలాల్ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గిరిజన సంప్రదాయ ప్రకారం నిర్వహించిన నృత్యాలు అందరిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో రాము, భాను నాయక్, పీర్ చంద్, వసంత్, రతన్, శివలాల్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

అమ్మవారి ఆలయం వద్ద పరిసరాలు శుభ్రపర్చాలి

బోధన్,ఆగస్టు5(ఆంధ్రజ్యోతి): బోధన్ పట్టణం చెక్కి తలాబ్ కాలనీలో ఉన్నట్టువంటి కట్ట పోచమ్మ గుడి పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచాలని 28వ వార్డు బీజేవైఎం అధ్యక్షులు ఏనుగంటి గౌతం కుమార్ అన్నారు. మంగళవారం బోధన్ మున్సిపల్ కమిషనర్ జాదవ్ కృష్ణకు బీజేవైఎం నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలతో కలిసి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోచమ్మ గుడి ఆలయానికి వంద సంవత్సరాల చరిత్ర ఉందని అమ్మవారి విశిష్టతను పేర్కొన్నారు. అమ్మవారి ఆలయ పరిసరాలను నిత్యం శుభ్రపర్చి భక్తులకు సౌకర్యంగా ఉంచాలని విన్నవించారు. ఆలయ పరిసరాలలో అసాంఘిక కార్యకలాపాలు జరపకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బూత్ అధ్యక్షులు విజయ్, గంగాసాగర్, లింగం, శ్రీకాంత్, కిరణ్, వెంకటేష్, దీపక్, కళ్యాణ్, ప్రసాద్, ఆకాష్, వినోద్‌లతో స్థానిక కాలనీవాసులు పాల్గొన్నారు.

ట్రాఫిక్ నిబంధనలపై విద్యార్థులకు అవగాహన

రెంజల్,ఆగస్టు5(ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో ట్రాఫిక్ నియమ నిబంధనలపై మంగళవారం విద్యార్థులకు ట్రాఫిక్ ఏసీపీ మస్తాన్ అలీ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. విద్యార్థులు ట్రాఫిక్ నియమ నిబంధనలపై అవగాహన కల్పించారు. ప్రతి విద్యార్థి ట్రాఫిక్ నిబంధనలను తెలుసుకోవాలని వీటి ద్వారా వారి తల్లిదండ్రులకు సూచించాలన్నారు. ద్విచక్ర వాహనాలపై హెల్మెట్ తప్పనిసరిగా వాడాలన్నారు. వాహనాలకు సరైన పత్రాలు ఉండాలన్నారు. ప్రతి వాహనదారుడు హెల్మెట్ తప్పక పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ సీఐ చందర్ రాథోడ్, రెంజల్ ఎస్ఐ చంద్రమోహన్, పాఠశాల ప్రిన్సిపాల్ ఫెరోజ్ హైదర్ తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలని హైకోర్టు న్యాయాధికారికి వినతి

ఆర్మూర్ ,ఆగస్టు 5(ఆంధ్రజ్యోతి):ఆర్మూర్ న్యాయస్థానంలో ఉన్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ మంగళవారం హైకోర్టులో ఉన్నఆర్మూర్ న్యాయస్థానపోర్టు పోలియో జడ్జిమాధవిలతకు ఆర్మూర్ బార్ అసోసియేషన్ సభ్యులు వినతి పత్రం అందజేశారు.బార్‌అసోసియేషన్‌అధ్యక్షుడు శ్రీధర్ ఆధ్వర్యంలో న్యాయాధికారి మాధవిల తను కలిసిన న్యాయవాదులు ఆర్మూర్ న్యాయస్థానంలోని సమస్యలను వివరించి వాటిని పరిష్కరిం చాలని కోరారు. జడ్జీ సమస్యల పరిష్కారానికి కృషిచేస్తామని తెలిపారని న్యాయవాదులు పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో ఆర్మూర్‌బార్ అసోసియేషన్‌కార్యవర్గ సభ్యులు,న్యాయ వాదులు పాల్గొన్నారు.



న్యాయాధికారికి వినతి పత్రం ఇస్తున్న దృశ్యం

రాష్ట్రస్థాయి అథ్లెటిక్ పోటీలకు బినోల విద్యార్థిని

నవీపేట,ఆగస్టు5(ఆంధ్రజ్యోతి): మండలంలోని జడ్పీహెచ్ఎస్ బినోలకు చెందిన జే.తేజశ్విని అనే 6వ తరగతి విద్యార్థిని రాష్ట్రస్థాయి అథ్లెటిక్ పోటీలలో పాల్గొనడానికి ఎంపికైందని పాఠశాల పీఈటీ కిషన్ తెలిపారు. ఈ నెల 7న జనగామలో జరిగే అండర్-12 రాష్ట్రస్థాయి అథ్లెటిక్ పోటీలలో తేజశ్విని ఎంపిక కావడం పట్ల పాఠశాల ప్రధానోపాధ్యాయులు, పీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షులు మోహన్ రెడ్డి అభినందించారు. ఈ సందర్భంగా మంగళవారం పాఠశాలలో తేజశ్విని ఉపాధ్యాయ సిబ్బంది ప్రత్యేకంగా అభినందించారు.

బీఎస్పీ పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

బోధన్,ఆగస్టు5(ఆంధ్రజ్యోతి): బహుజన సమాజ్ పార్టీ నిజామాబాద్ జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశం బోధన్‌లో ఏర్పాటు చేయడం జరిగిందని రాష్ట్ర కార్యదర్శి గంగాధర్ గైని తెలిపారు. మంగళవారం ఏర్పాటు చేసిన బహుజన్ సమాజ్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గ్రామస్థాయి నుండి అసెంబ్లీ వరకుపార్టీని బలోపేతం చేస్తూ ప్రతి కార్యకర్త కృషి చేయాలని, రానున్న స్థానిక ఎన్నికలకు సిద్దంగా ఉండాలని ఆయన కార్యకర్తలకు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు సింగడి పాండు, జిల్లా అధ్యక్షులు నీరడి రవి, అసెంబ్లీ నీరడి శంకర్, బాగారే గంగాధర్, జిల్లాలోని బీఎస్పీ ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

బషీరాబాద్ ఐటీఐలో నేటి నుంచి వాక్ ఇన్ స్పాట్ అడ్మిషన్లు ప్రారంభం

కమ్మర్‌పల్లి,ఆగస్టు 5:(ఆంధ్రజ్యోతి) నిజామాబాద్ జిల్లా కమ్మర్‌పల్లి మండలం బషీరాబాద్ ఐటీఐ కళాశాలలో 2025-26 విద్యాసంవత్సరంనకు గాను నేటి నుండి వాక్ ఇన్‌స్పాట్ అడ్మీషన్‌లు జరుగుచున్నాయని ఆసక్తిగల విద్యార్థులు దకాస్తులు చేసుకోవాలని బషీరాబాద్ ఐటీఐ కళాశాల ప్రిన్సిపాల్ ఎం కోటరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. అడ్మిషన్లు ఆగస్టు 6 నుంచి ఆగస్టు 28 వరకు జరుగుతాయన్నారు. 16 సంవత్సరాలుపైబడిన అభ్యర్థులు అర్హులని, కోర్సుల వివరాలు, విద్యార్హతలకు వెబ్ సైట్ చూడాలన్నారు అదనపు సమాచారం కోసం 8500066380 8106795400 నెంబర్లకు సంప్రదించాలని సూచించారు.

వేల్పూర్ పాఠశాలకు మార్చ్‌ఫాస్ట్, గేమ్స్ డ్రెస్సులు వితరణ

వేల్పూర్, ఆగస్టు 5 (ఆంధ్రజ్యోతి): వేల్పూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు ఫీపుల్స్ వారియర్స్, హెల్పింగ్ అండ్ స్వేచ్ఛంద సేవాసంస్థ ఆధ్వర్యంలో ఇజ్రాయేల్‌లో ఉంటున్న వారి మిత్రుడు ప్రేమనందం జన్మదినం పురు స్కరించుకుని పాఠశాలలోని విద్యార్థులకు మార్చిఫాస్ట్, గేమ్స్ దుస్తువులతో పాటు, సౌండ్ సిస్టం అందజేశారు. సుమారు రూ.70వేల విలువగల 40 మార్చిఫాస్ట్, 35 గేమ్స్ కు సంబందించిన దుస్తువులతో పాటు ఒకసౌండ్ సిస్టం సామగ్రిని హెచ్ఎం రాజన్నకు అందజేశారు. ఈకార్యక్రమంలో ప్రేమనందం మిత్రులు ఆర్మూర్ నిఖిల్, అంక్సాపూర్ నిఖిల్, చిట్టిబాబు, ప్రధానోపాధ్యాయుడు రాజన్న, ఏపీపీ చైర్మన్ హరిత, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ట్రిపుల్ ఐటీకి ఎంపికైన విద్యార్థులకు సన్మానం

భీమ్‌గల్ రూరల్, ఆగస్టు 5 (ఆంధ్రజ్యోతి): మండలంలోని మారుమూల గ్రామం కారెపల్లికి చెందిన మూడవత్ అరవింద్, మూడవత్ మహేందర్ ఇద్దరు విద్యార్థులు ట్రిపుల్ ఐటీ లో సీట్లు సాధించినందుకు గ్రామస్థులు బాసర ట్రిపుల్ ఐటీలో ఒకరు , మహబూబ్ నగర్ ట్రిపుల్ ఐటీలో ఒకరు సీట్లు సాధించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాకులు జేజే నర్సయ్య, అనంత్‌రావు, కుంట రమేష్, గోపాల్, సురేందర్, సీసీ నరేస్, బాపులాల్ నాయక్, రవి నాయక్, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

24 గంటలు కరెంట్ అందించాలని వినతి

ముప్కాల్, ఆగస్టు 5 (ఆంధ్రజ్యోతి): బాల్కొండ మండల కేంద్రంలోని విద్యుత్ సబ్‌స్టేషన్‌ను రైతులు ముట్టడించి తమకు నాణ్యమైన త్రీఫేజ్ కరెంట్ అందించాలంటూ అధికారులను కోరారు. తీవ్రమైన ఎండలకు పంటలు ఎండిపోతున్నాయని 24 గంటలు త్రీఫేజ్ రెంట్ కరెంట్ అందించాలని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పెంటు రాజేశ్వర్, నర్సయ్య, అంబటి సాయన్న, రాజేశ్వర్ పాల్గొన్నారు.

ప్రీప్రైమరీలో బోధించడానికి దరఖాస్తులు

జక్రాన్‌పల్లి, ఆగస్టు 5 (ఆంధ్రజ్యోతి): మండలంలోని నారాయణపేట్ ప్రాథమి కోన్నత పాఠశాల, పుప్పాలపల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో ప్రీప్రైమరి సెక్షన్ పాఠ శాలలను ప్రభుత్వం మంజూరు చేసిందని మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పాఠశాలలో బోదించడానికి కనీస విద్యార్హత ఇంటర్మీడియట్ ఉత్తీర్ణులై ఉండా లన్నారు. ఆసక్తిగల అభ్యర్థులు ఈనెల 7వ తేదీన సంబందిత పాఠశాల ప్రధానోపా ,ధ్యాయులకు ధరఖాస్తు చేసుకోవాలన్నారు. అలాగే ఆయా పోస్టు కోసం ధరఖాస్తు చేసుకునే అర్హులైన అభ్యర్థులు ఏడవ తరగతి ఉత్తీర్ణులై ఉండాలన్నారు. జక్రాన్‌పల్లి మండలానికి చెందిన అభ్యార్థులు వీటికోసం ధరఖాస్తులు చేసుకోవాలన్నారు.

తల్లిపాల వారోత్సవాలు

నవీపేట,ఆగస్టు5(ఆంధ్రజ్యోతి):మండలంలోని కోస్లీలో మంగళవారం తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు.స్థానిక గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఎంఈవో అశోక్, సూపర్‌వైజర్ భాగ్యలక్ష్మి, అంగన్‌వాడీ టీచర్లు, ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయినులు పాల్గొన్నారు.



తల్లులకు అవగాహన కల్పిస్తున్న దృశ్యం

సాలూర: పుట్టిన బిడ్డకు ముర్రుపాలు ఎంతో శ్రేష్టమైనవని మెడికల్ ఆఫీసర్ రాజ్ కుమార్, సెక్టార్ సూపర్‌వైజర్ గంగావేణి అన్నారు. తల్లిపాల వారోత్సవాలలో భాగంగా మంగళవారం సాలూర రెండవ సెక్టార్‌లోని అంగన్‌వాడీ సెంటర్‌లలో తల్లిపాల వారోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. తల్లిపాల యొక్క ప్రాముఖ్యతను వివరించారు. బిడ్డ పుట్టిన వెంటనే ముర్రుపాలు తాగించడం వలన రోగ నిరోధక శక్తి పెరుగుతుందని స్పష్టం చేశారు. ఎలాంటి సందేహాలు ఉన్న డాక్టర్లను సంప్రదించి నివృత్తి చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సెక్టార్ సూపర్‌వైజర్ గంగావేణి, అంగన్‌వాడీ టీచర్‌లుసునీత, గంగామణి, గోదావరి,సరోజ, మహాదేవి ఉన్నారు.

ఏర్గట్ల:మండల కేంద్రంలోని అంగన్‌వాడీ కేంద్రం వద్ద మంగళవారం ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. ఇట్టి కార్యాక్రమంలో ఐసీడిఎస్ పీడి రసూల్, సీడిపివో స్వర్ణలత, ఏసిడీపివో సూపర్‌వైజర్ సరస్వతి పాల్గొని చిన్నారులకు అన్నప్రాసన, శ్రీమంతాలు, అక్షరాభ్యాసం చేయించి, తల్లిపాల ప్రాముఖ్యతపై గర్భిణీలకు, బాలింతలకు వివరించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ నిర్వాహకులు పాల్గొన్నారు.

ఖాళీగా ఉన్న సీట్ల భర్తీకి దరఖాస్తుల ఆహ్వానం

నవీపేట,ఆగస్టు5(ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని మోడల్ పాఠశాల, జూనియర్ కళాశాలలో ఖాళీగా ఉన్న సీట్ల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని ప్రిన్సిపాల్ శ్రీనివాస్ తెలిపారు. 6వ తరగతి నుండి 10వ తరగతితో పాటు ఇంటర్మీడియట్ సీఈసీలో ఖాళీగా ఉన్న సీట్లను భర్తీ చేయడం జరుగుతుందని ఆసక్తి గల విద్యార్థులు ఈ నెల 12లోగా సంబంధిత ధ్రువీకరణ పత్రాలతో పాఠశాలలో సంప్రదించాలని కోరారు.

వరలక్ష్మీ వ్రతానికి విరాళం

ముప్కాల్ ,ఆగస్టు 5 (ఆంధ్రజ్యోతి): ముప్కాల్ మండల కేంద్రంలోని నూతనంగా నిర్మించిన శుక్రవారం దేవి మందిరంలో వరలక్ష్మీ పూజ నిర్వహించుటకు రూ.20వేలు గుండు హన్మంత్‌రావు కమిటి సభ్యులకు అందజేశారు. వచ్చే శుక్రవారం వరలక్ష్మీ వ్రతాన్ని ఘనంగా నిర్వహించనున్నట్లు కమిటి సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో శుక్రవారం దేవి కమిటి సభ్యులు కంచు గంగాధర్, కట్ట మహేష్, దాసరి నర్సింగ్‌దాస్, స్వామి, తదితరులు పాల్గొన్నారు.

వీధి కుక్కల పట్ల జాగ్రత్తలు తీసుకోవాలి

ఆర్మూర్‌టౌన్, ఆగస్టు 5(ఆంధ్రజ్యోతి): వీధి కుక్కలపట్ల ప్రజలుజాగ్రత్తలు వహించాల ని మున్సిపల్ కమిషనర్‌రాజు తెలిపారు. మంగళవారం మున్సిపల్ పరిధిలోని 27, 30వ వార్డులలో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన వందరోజుల కార్యచరణ ప్రణాళిక కార్యక్ర మంలో భాగంగా తడి పొడి చెత్తపై ప్రజలకు అవగాహన కల్పించారు.ఈకార్యక్రమలో మున్సిపల్ పర్యావరణ ఇంజనీర్ పూర్ణమౌలి, ఇన్‌చార్జీ సానిటరీ ఇన్‌స్పెక్టర్ సురేష్,వార్డు ఆఫీసర్లు, జవాన్లు, మెప్మాఆర్పీలు పాల్గొన్నారు.

అంత్యక్రియలకు ఆర్థిక చేయూత

సాలూర,ఆగస్టు5(ఆంధ్రజ్యోతి): సాలూర మండల కేంద్రానికి చెందిన మేదర్ సాయిలు అనే వ్యక్తి అనారోగ్యంతో మంగళవారం మృతి చెందారు. మృతుడి కుటుంబం కటిక నిరుపేదలు. గ్రామ యువకులు, గ్రామస్థులు అంత్యక్రియల నిర్వహణ కొరకు ఆర్థిక సహాయం అందజేశారు. సహాయం చేసిన వారందరికీ బాధ్యత కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ యువకులు, గ్రామస్థులు ఉన్నారు.

నాట్యంలో జక్కుల లక్ష్మీ ప్రతిభ

ముప్కాల్,ఆగస్టు 5(ఆంధ్రజ్యోతి): మహారాష్ట్రలోని శిర్డిలో సాయి సంస్థ ఆధ్వ ర్యంలో నిర్వహించిన బారత నృత్య ఉత్సవంలో పాల్గొన్న నాట్యమయూరి ముప్కాల్ కు చెందిన జక్కుల లక్ష్మీ పాల్గొని మంచి ప్రతిభ కనబర్చినట్లు తల్లి దండ్రులు జక్కుల రమాదేవి, ప్రవీణ్ తెలిపారు. ప్రతిభ కనబర్చినందుకు కన్సలేషన్ బహు మతి లభించినందుకు తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేశారు.



కోమటిపల్లి, నికాల్‌పూర్ గ్రామాల మధ్య ఉధృతంగా పారుతున్న అలుగు (ఫైల్)

బ్రిడ్జి నిర్మాణానికి మోక్షం ఎప్పుడో?

- కోమటిపల్లి, నికాల్‌పూం గ్రామాల మధ్య రాకపోకలకు ఇబ్బందులు
- వానాకాలం అలుగు ఉధృతికి స్తంభిస్తున్న రాకపోకలు

డొంకేశ్వర్, ఆగస్టు5(ఆంధ్రజ్యోతి): డొంకేశ్వర్ మండలంలోని నికాల్‌పూర్, కోమటిపల్లి గ్రామాల మధ్య వాగుపై బ్రిడ్జి నిర్మించకపోవడంతో స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గత కొన్నేళ్లుగా సమస్య పరిష్కారం కాకపోవడంతో ప్రతీ సంవత్సరం వర్షాకాలంలో రహదారి వెంట అలుగు ఉధృతిగా ప్రవహించి రాకపోకలు నిలిచిపోతున్నాయి. బ్రిడ్జి నిర్మిస్తే కోమటిపల్లి నుంచి నికాల్‌పూర్ వెళ్లడానికి సులభంగా ఉంటుంది. ఈ రోడ్డు డొంకేశ్వర్ నుంచి ఉమ్మెడి మీదుగా పంచగూడ వరకు ఉంది. ఈ మార్గంలో నిత్యం కార్లు, బైక్‌లపై వందల సంఖ్యలో ప్రయాణిస్తారు. ఈ రోడ్డు మార్గం సరిగా లేకపోవడంతో కోమటిపల్లి, నికాల్‌పూర్ గ్రామ ప్రజలకు అవస్థలు తప్పడంలేదు. వర్షాకాలంలో కోమటిపల్లి ప్రజలు డొంకేశ్వర్ కార్యాలయ పనుల నిమిత్తం రావాలంటే షాపూర్‌వైపు నుంచి వస్తున్నారు. నికాల్‌పూర్ ప్రజలు వ్యవసాయ పనుల నిమిత్తం వెళ్లాలంటే కోమటిపల్లి వైపు షాపూర్‌మీదుగా తిరిగి వెళ్తున్నారు. వర్షాకాలం వచ్చిందంటే వాగు అలుగు ఉధృతి పెరిగి రెండు గ్రామాల మధ్య రాకపోకలు నిలిచిపోతాయి. వర్షాకాలంలో వాగు దాటుతుంటే ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని వాహనదారులు, రైతులు భయాందోళన చెందుతున్నారు. నీటి ఉధృతికి వాగులో పడి ఇప్పటివరకు అనేకమంది గాయాలపాలైన ఘటనలు ఉన్నాయి. కోమటిపల్లి, నికాల్‌పూర్ గ్రామాల అవతల వ్యవసాయ భూములు ఉండడంతో నిత్యం ఇబ్బందులు పడుతు వాగుదాటాల్సి వస్తుందని రైతులు ఆవేధన వ్యక్తం చేస్తున్నారు. బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని రెండు గ్రామాల స్థానిక ప్రజలు కోరుతున్నారు.

బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలి

- సీహెచ్ మహేష్, కోమటిపల్లి గ్రామం



వర్షాకాలంలో అలుగు ఉధృతంగా పారి వాగు దాటే సమయంలో రైతులు, వాహనదారులు, విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. నీటి ప్రవాహనం ఎక్కువ ఉండి దాటే సమయంలో ప్రమాదాలు జరుగుతున్నాయి. ఈ మార్గంలో వివిధ అవసరాల నిమిత్తం వందల సంఖ్యలో రైతులు ప్రయాణిస్తారు. అధికారులు స్పందించి బ్రిడ్జి నిర్మాణం చేపడితే మా కష్టాలు తీరుతాయి.



బహుమతులు అందుకుంటున్న వరంగల్ జట్టు



బహుమతులు అందుకుంటున్న నిజామాబాద్ జట్టు

తెలంగాణ ట్రాన్స్‌కో అంతర్ జిల్లాల హాకీ పోటీల్లో

విజేతగా వరంగల్, రన్నర్‌గా నిజామాబాద్ జట్లు

సుభాష్‌నగర్, ఆగస్టు 5 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ ట్రాన్స్‌కో అంతర్ జిల్లాల హాకీ టోర్నమెంట్ విజేతగా వరంగల్, రన్నర్‌గా నిజామాబాద్ జట్లు నిలిచాయి. నగరంలోని పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో మంగళవారం జరిగిన సెమీ ఫైనల్ పోటీలు ఉత్కంఠగా సాగాయి. పోటీల్లో వరంగల్, నిజామాబాద్ జట్లు గెలిచి ఫైనల్‌కు చేరుకున్నాయి. ఫైనల్ మ్యాచ్‌కు వర్షం కురవడంతో ఫైనల్ మ్యాచ్‌ను షూట్‌ఔట్‌కు కుదించారు. షూట్‌ఔట్ పోటీలలో వరంగల్ 3గోల్స్ చేయగా నిజామాబాద్ జట్టు 1గోల్‌తో సరిపెట్టుకుంది. దీంతో 3-1 తేడాతో వరంగల్ జట్టు ఛాంపియన్‌గా నిలిచింది. ఈ పోటీల ముగింపు కార్యక్రమానికి ఎస్‌ఈలు పీవీ రావు, ఆర్.రవీందర్‌లు హాజరై బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గెలుపు ఓటములను క్రీడాస్ఫూర్తిగా తీసుకోవాలని అన్నారు. ఉద్యోగులు ప్రతీరోజు వ్యాయామం చేస్తూ కొంత సమయాన్ని ఆటలకు కేటాయించి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని అన్నారు. కార్యక్రమంలో డీఈలు రమేష్, ఆర్గనైజర్లు తోట రాజశేఖర్, సురేష్‌కుమార్, శంకర్ నాయక్, స్పోర్ట్స్ సెక్రెటరీ గోపి, ఉత్తమ్, దినేష్, మూర్తి, సీనయ్య, సతీష్, సుభాన్, పటాన్, సత్యనారాయణ, ఎంపైర్‌లుగా స్వామి, శ్రీకాంత్, హరీష్, గంగాధర్‌లు వ్యవహరించారు.

ఏడీఈ తోట రాజశేఖర్‌కు సన్మానం

జాతీయ రెడ్‌క్రాస్ అవార్డు గ్రహీత ఏడీఈ తోట రాజశేఖర్‌ను విద్యుత్ శాఖ ఉద్యోగులు ఘనంగా సన్మానించారు. రెడ్‌క్రాస్‌తో పాటు సమాజ సేవలో ముందుంటూ స్వయంగా 84 సార్లు రక్తదానం చేసిన తోట రాజశేఖర్‌ను అభినందించారు. శాలువా, పుష్పగుచ్చంతో సన్మానించారు. కార్యక్రమంలో ఎస్‌ఈ రవీందర్, విద్యుత్‌శాఖ ఉద్యోగులు పాల్గొన్నారు.



రాజశేఖర్‌ను సన్మానిస్తున్న విద్యుత్ శాఖ అధికారులు



జెండా వద్ద ప్రత్యేక పూజలు చేస్తున్న ఎమ్మెల్యే పైడి రాకేష్‌రెడ్డి



జాతరలో కొనుగోలు చేస్తున్న మహిళలు

ఘనంగా జెండా బాలాజీ జాతర

- ఆర్మూర్ పట్టణ, పరిసర ప్రాంతాల నుంచి తరలించిన భక్తులు
- పాల్గొన్న ఎమ్మెల్యే పైడి రాకేష్‌రెడ్డి

పెర్కిట్, ఆగస్టు5 (ఆంధ్రజ్యోతి): ఆర్మూర్ పట్టణంలోని జెండాగల్లిలో గల జెండా బాలాజీ ఆలయంలో మంగళవారం సర్వసమాజ్ ప్రజా ఐక్యసమితి ఆధ్వర్యంలో జెండా జాతరను ఘనంగా నిర్వహించారు. ఆర్మూర్ పట్టణ, పరిసర ప్రాంతాల నుంచి భక్తులు అధికంగా విచ్చేసి వేంకటేశ్వర స్వామిని దర్శనం చేసుకున్నారు. జాతరకు విచ్చేసిన పిల్లలు, పెద్దలు జాతరలోని ఆటవస్తువులు, మహిళలు గాజులు, తినుబండారాలు కొనుగోలు ఏస్తూ ఆనందంగా గడిపారు. ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి విచ్చేసి జెండాకు ప్రత్యేక పూజలు చేశారు. వేంకటేశ్వర ఆలయంలో వేదమంత్రోచ్చరణల మధ్యపూజలు చేసి దర్శనం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హిందువులు ఐక్యమత్యంతో ఉండి పండగలన్నింటిని ఘనంగా జరుపుకోవాలని, రాబోయే తరం వారికి పండుగల ప్రాధాన్యం గురించి, జాతర గురించి అవగాహన కల్పించాలని అన్నారు. అదేవిధంగా ఈఆర్ ఫౌండేషన్ ఈనవతి రాజశేఖర్ విచ్చేసి జెండాబాలాజీని దర్శించుకున్నారు. కార్యక్రమంలో సర్వసమాజ్‌ప్రజా ఐక్యసమితి అధ్యక్షుడు కొట్టాల సుమన్, కార్యదర్శి దినేష్ పాల్గొన్నారు.



ఆలయంలో వద్ద భక్తులు



తమలపాకులను పేరుస్తున్న జంటలు

మారుతి మందిరంలో ప్రత్యేక పూజలు

- లక్ష తమలపాకులతో 101 జంటల పూజలు

బోధన్, ఆగస్టు 5 (ఆంధ్రజ్యోతి): బోధన్ పట్టణంలోని మారుతీ మందిరంలో మంగళవారం శ్రావణ మాసాన్ని పురస్కరించుకుని 101 జంటలు లక్ష తమలపాకుల ప్రత్యేక పూజలు చేశాయి. ఆలయ అర్చకులు ప్రవీణ్ మహరాజ్ మాట్లాడుతూ లక్ష తమలపాకుల ప్రత్యేక పూజలతో కోరిన కోర్కెలు అన్నీ నెరవేరుతాయని అన్నారు. 101 జంటలు ముందుగానే తమ పేర్లను నమోదు చేసుకున్నాయని, మంగళవారం తెల్లవారుజాము నుంచే జంటలన్నీ ఒక చోటుకు చేరి లక్ష తమలపాకులను చేర్చి పూజా మహోత్సవాన్ని వైభవంగా నిర్వహించాయని చెప్పారు. కార్యక్రమంలో పట్టణ ప్రముఖులు, ఆలయ కమిటీ చైర్మన్ గుండెటి శంకర్, ఆలయ కార్య నిర్వాహణ అధికారి రాములు, తదితరులున్నారు.

సీజనల్ వ్యాధుల పట్ల విద్యార్థులకు అవగాహన



విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న దృశ్యం

ఆర్మూర్ టౌన్, ఆగస్టు 5 (ఆంధ్రజ్యోతి): మున్సిపల్ పరిధిలోని మామిడిపల్లిలోని జడ్పీహెచ్‌ఎస్ పాఠశాలలో యూపీహెచ్‌సీ ఆధ్వర్యంలో విద్యార్థులకు సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించారు. ఇంటి పరిసరాలను ఎప్పటికప్పుడు శుభ్రపర్చుకోవాలని, నీటి నిల్వలు ఉండకుండా జాగ్రత్తలు చేపట్టాలని, వ్యాధులు రాకుండా జాగ్రత్తలు వహించాలని తెలిపారు. కార్యక్రమ ంలో సబ్‌యూనిట్ ఆఫీసర్ సాయి, సీహెచ్‌వో ప్రతీప్‌కుమార్, ఆనంద్, సౌందర్య, హెచ్‌ఎం ఆశావర్కర్లు పాల్గొన్నారు.

ముఖ గుర్తింపుతో

పింఛన్‌దారుల ఇక్కట్లు!

- నెట్‌వర్క్ లేక.. కళ్లు స్కాన్ కాక ఇబ్బందులు
- గంటల తరబడి పడిగాపులు

మద్నూర్, ఆగస్టు 5 (ఆంధ్రజ్యోతి): ముఖ గుర్తింపులో పెంఛన్ దారులకు తంటాలు తప్పడం లేదు. బయోమెట్రిక్‌తో సమస్యలు తలెత్తుతుండడంతో ప్రభుత్వం ఐరిస్ విధానాన్ని అమలు చేస్తోంది. మండలంలోని మారుమూల గ్రామాల్లో నెట్‌వర్క్ సరిగాలేకపోవడం, బీపీఎంలకు నూతన టెక్నాలజీ మొబైల్‌లు అందచేయకపోవడం, ఐరిస్ ముఖాలు, కళ్లు స్కాన్ కాకపోవడంతో వృద్ధులు, చూపు లేని వారు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈనెల నుంచి ఆసరా పింఛన్లు ఫేస్ రికగ్నేషన్ విధానానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. వేలిముద్రల ఆధారంగా పింఛన్లు ఇస్తున్న విధానంలో లోపాలు ఉండడంతో ఆ సమస్య నుంచి బయటపడేందుకు నూతన విధానం అమల్లోకి తెచ్చింది. పింఛన్‌దారులకు సులభంగా పింఛన్ అందజేసేలా ఫేస్ రికగ్నేషన్ యాప్ ద్వారా ఫొటోలు తీసి అప్లోడ్ చేసి లబ్ధిదారులకు డబ్బులు ఇవ్వాలని నిర్ణయించారు. కానీ ఇందులో సైతం పలువురి ఐరీష్ రాకపోవడంతో మండలంలోని ప్రతీ గ్రామంలో వారిని పక్కన పెడుతున్నారు. అధికారులు తీసుకునే నిర్ణయం ఆధారంగా వారికి పింఛన్లు ఇవ్వడం జరుగుతుందని బీపీఎంలు చెబుతున్నారు. ప్రతీ గ్రామంలో కొందరైన వృద్ధులకు, కంటి చూపు లేనివారికి ఐరిస్ రావడం లేదని తెలుస్తోంది. ప్రస్తుతం బీపీఎంల ఫోన్‌లలో యాప్‌ను డౌన్‌లోడ్ చేసి ఇచ్చారు. వారి వద్ద ఉన్న ఫోన్లు పాత టెక్నాలజీ కావడంతో కొంతమంది ఫోన్లు సరిగా పనిచేయడం లేదన్న ఆరోపణలు వస్తున్నాయి. ఆసరా పింఛన్ పొందుతున్న వారిలో కొందరు అనర్హులు ఉన్నారని ప్రభుత్వానికి నివేదికలు వెళ్లాయి. ఆధార్ కార్డు ల్లో వయస్సు మార్చు నకిలీ పీఎఫ్ కార్డులతో బీడీ పింఛన్లు పొందేవారు ఈ యాప్ ద్వారా బయటపడుతారని తెలుస్తోంది. పారదర్శకంగా పింఛన్లు అందజేసేందుకు యాప్ దోహదపడుతుందంటున్నారు. కానీ ప్రభుత్వం అనుకున్న విధంగా వృద్ధులు చూపులేని వారికి ఇబ్బందులు తప్పడంలేదు.



మద్నూర్ పోస్టాపీసు పడిగాపులు కాస్తున్న వృద్ధులు

ఉమ్మడి మద్నూర్‌లో 9,780 మంది పింఛన్‌దారులు

రాష్ట్ర ప్రభుత్వం 10 రకాల పింఛన్లను అందజేస్తోంది. ఉమ్మడి మద్నూర్ మండలంలో 9780 మంది పింఛన్‌దారులు ఉన్నారు. వారిలో వృద్ధులు 4,940, వితంతువులు 3378, వికలాంగులు 1191, ఒంటరి మహిళలు 214, బీడీ కార్మికులు 37మంది ఉన్నారు. వీరికి ప్రతీనెల రూ.2కోట్ల 19లక్షల 62వేల 656 నిధులు పంపిణీ చేస్తున్నారు. ఐరిష్ రానివారు మండల వ్యాప్తంగా వందలాదిగా ఉంటారని గ్రామాల్లోని బీపీఎంల ద్వారా తెలుస్తోంది.

ఆర్మూర్ సబ్‌కలెక్టర్‌గా అభిగ్నాన్ మాల్వియా బాధ్యతల స్వీకరణ

ఆర్మూర్, ఆగస్టు 5 (ఆంధ్రజ్యోతి): ఆర్మూర్ సబ్‌కలెక్టర్‌గా అభిగ్నాన్ మాల్వియా మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటి వరకు ఆర్మూర్‌కు ఆర్డీవో పాలనాధికారిగా ఉండగా ప్రభుత్వం సబ్ కలెక్టర్ పోస్టును ఆర్మూర్‌కు మంజూరు చేసింది. ఆర్మూర్ పట్టణానికి ఐఏఎస్ అధికారిని సబ్‌కలెక్టర్‌గా నియమించడం ఇదే మొదటి సారి. సబ్‌కలెక్టర్ అభిగ్నాన్ మాల్వియాకు ఆర్డీవో రాజాగౌడ్ పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు.



బాధ్యతలు చేపట్టిన సబ్ కలెక్టర్ అభిగ్నాన్ మాల్వియా

ఆర్మూర్ సబ్‌కలెక్టర్‌ను సన్మానించిన ఏఎంసీ చైర్మన్

సబ్ కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన అభిజ్ఞాన్ మాల్వియను ఆర్మూర్ మార్కెట్ కమిటీ చైర్మన్, సాయిబాబా గౌడ్, కాంగ్రెస్ నాయకులు రవికాంత్‌రెడ్డి, అజ్జు సన్మానించారు. అలాగే ఇదివరకు ఆర్డీవోగా పనిచేసిన రాజాగౌడ్ పదోన్నతిపై హన్మాకొండ డీఆర్‌వోగా బదిలీ కావడంతో ఆయనను సైతం పలువురు ఆయనను సన్మానించారు. అనంతరం ఆలూర్ తహసీల్దార్ రమేష్, సిబ్బంది సబ్‌కలెక్టర్‌ను సన్మానించారు.

సబ్ కలెక్టర్‌ను సన్మానిస్తున్న నాయకులు



ట్రేడ్ లైసెన్స్‌లపై నజర్

- వ్యాపారులను గుర్తించే బాధ్యత జవాన్లు, వార్డు అధికారుల బృందానికి
- నోటీసులు ఇచ్చేందుకు సిద్ధమవుతున్న అధికారులు
- ఆదాయం పెంచే దిశగా చర్యలు

ఎల్లారెడ్డి, ఆగస్టు5 (ఆంధ్రజ్యోతి): ఎల్లారెడ్డి పట్టణకేంద్రంలో లైసెన్సుల జారీ, పునరుద్ధరణ ప్రక్రియ వేగవంతం చేయడానికి మున్సిపల్ అధికారులు ప్రత్యేక దృష్టిసారించారు. లైసెన్స్ లేకుండా వ్యాపారం చేస్తున్న వారిని గుర్తించి వారికి అధికారులు నోటీసులు ఇచ్చేందుకు కసరత్తు చేస్తున్నారు. ఈ మేరకు ఎల్లారెడ్డి మున్సిపల్ పరిధిలోని వ్యాపార సంస్థలు నిబంధనల ప్రకారం నడుచుకుంటున్నాయో లేదో తనిఖీ చేయడానికి కమర్షియల్ భవనాలను పరిశీలించే బాధ్యత జవాన్లకు వార్డు అధికారులకు అప్పగించారు. ఇప్పటివరకు కొంతమంది వ్యాపారులను అధికారులు గుర్తించి వారికి నోటీసులు ఇచ్చేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు సమాచారం. సంస్థలను గుర్తించి వాటిపై చర్యలు తీసుకోవాలని అధికారులు నిర్ణయించారు. కమర్షియల్ ఇంటి నంబర్లు ఉన్న భవనాల్లో వ్యాపారాలు నిర్వహిస్తున్నారా? అలా చేస్తే వారికి లైసెన్స్ ఉందా అనేది జవాన్లు వార్డు అధికారులు పరిశీలించి వివరాలను నమో దు చేసుకుని అధికారులకు నివేదికలు అందజేస్తున్నారు. లైసెన్స్ లేకుం డా వ్యాపారాలు నిర్వహించొద్దని, లేకుంటే జరిమానా విధిస్తామని అధికారులు హెచ్చరిస్తున్నారు.

నిబంధనల అమలు, పారదర్శకత

వ్యాపారులు నిబంధనలకు లోబడి పని చేస్తున్నాయని నిర్ధారించడానికి ట్రేడ్ లైసెన్సులు తప్పనిసరి. ఈ తనిఖీలతో అక్రమ వ్యాపార కార్యకలాపాలను నివారించవచ్చని అధికారులు ప్రశ్నిస్తున్నారు. నిబంధనలు పాటించని వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకోవడానికి కూడా అధికారులు వెనకాడబోమని హెచ్చరిస్తున్నారు. పట్టణ కేంద్రంలోని వ్యాపారులందరూ తమ లైసెన్స్‌లను పరిశీలించుకోవాలని, గడువు ముగిసినట్లయితే తక్షణమే పునరుద్ధరించుకోవాలని అధికారులు సూచిస్తున్నారు. కొత్తగా వ్యాపారం ప్రారంభించే వారు తప్పనిసరిగా లైసెన్స్ పొందాలని స్పష్టం చేశారు. కొత్త లైసెన్స్ కోసం ఆన్‌లన్‌లోనే నేరుగా దరఖాస్తు చేసుకోవచ్చని, కార్యాలయానికి వచ్చే అవసరం కూడా లేదని అధికారులు సూచిస్తున్నారు.

సర్కారు ఆదాయం పెంచడమే లక్ష్యం

లైసెన్సులతో వచ్చే ఆదాయం మున్సిపాలిటీ ఆదాయ వనరుల్లో కీలక పాత్ర పోషిస్తుంది. పట్టణంలో భారీ సంఖ్యలో వ్యాపార ,వాణిజ్య సముదాయాలు ఉండి వందలాది మంది వ్యాపారులు నిర్వహిస్తుండగా కొంత మందికి మాత్రమే ట్రేడ్ లైసెన్స్‌లు ఉన్నట్లు తెలుస్తోంది. ఇక రూపాయలు మాత్రమే ఆదాయం వస్తున్నట్లు సమాచారం. లైసెన్స్ ద్వారా ఆదాయం వచ్చే వీలున్న. ఆ మేరకు లైసెన్సులు జారీ కావడం లేదని తెలుస్తోంది. దీంతో ఆదాయం కోల్పోతుందని భావించి, ఈ ప్రత్యేక డ్రైవ్‌ను చేపట్టారు. ఈ చర్యలతో పన్నుల వస్తువులు పెంచి పట్టణ అభివృద్ధికి నిధులు సమకూర్చాలని లక్ష్యంగా పెట్టుకున్నారు.



వ్యాపారులకు ట్రేడ్ లైసెన్స్ అందజేస్తున్న మున్సిపల్ కమిషనర్ మహేష్‌కుమార్

ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తాం

- మహేష్‌కుమార్, మున్సిపల్ కమిషనర్, ఎల్లారెడ్డి



ట్రేడ్ లైసెన్స్‌లు లేని వ్యాపారులను గుర్తించేందుకు స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తాం. ఇప్పటికే జవాన్లకు వార్డు అధికారుల ద్వారా ఈ బాధ్యతలను అప్పగించాం. లైసెన్స్ కోసం కొత్తగా దరఖాస్తు చేసుకునే వారికి వార్డు అధికారుల ద్వారా అవగాహన కల్పిస్తున్నాం. లైసెన్స్ తీసుకునేలా వ్యాపారులను ప్రోత్సహించాలని సూచనలు చేశాం.

కేసీఆర్‌ను అరెస్టు చేస్తే అగ్నిగుండమే

(5వ పేజీ తరువాయి)

నివేదిక ఆధారంగా కేసీఆర్ జోలికి వస్తే తెలంగాణ ప్రజలు తిరగబడుతారని హెచ్చరించారు. కేసీఆర్‌పై కక్షసాధింపు చర్యలకు పాల్పడుతుందని అన్నారు. అరెస్టు చేసి జైల్లో పెట్టాలని రేవంత్‌రెడ్డి ప్రభుత్వం సాగిస్తున్న కుటీల కుతంత్రాలకు పులిస్టాప్ పెట్టకపోతే తెలంగాణ చరిత్ర తిరగరాసేలా మూడో యుద్ధానికి తెలంగాణ ప్రజలు, గులాబీ శ్రేణులు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. నిజామాబాద్ జిల్లా నుంచే కాంగ్రెస్ అకృత్యపాలనపై సమరశంఖం పూరిస్తామని తెలిపారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై గోష్ కమిషన్ ఇచ్చిన రిపోర్టు కాంగ్రెస్ అవినీతి బయోపిక్‌లా ఉందని ఎద్దేవ చేశారు. కాళేశ్వరం రిపోర్టు నిరాధార అవినీతి అబద్ధాలతో వండి వార్చిన కాంగ్రెస్ వంటకం అన్నారు. కాంగ్రెస్ నేతలు కేసీఆర్ చేసిన అభివృద్ధి సంక్షేమ పాలన చూసి నిప్పులు పోసుకుంటున్నారని తెలిపారు. ఎడారిగా మారిన తెలంగాణ భూములను పచ్చగా చేసిన కాళేశ్వరం నీళ్లను చూసి కాంగ్రెస్ నాయకుల కళ్లు మండుతున్నాయని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు ఒక ఆధునిక దేవాలయాన్ని దేశానికి అన్నం పెట్టే మహా జలశక్తి పీఠం అని అన్నారు. కాళేశ్వరం నీటిని రివర్స్ పంపింగ్ చేసి శ్రీరాంసాగర్‌కు పునర్జీవం ఇచ్చామని తెలిపారు. నీరు లేక ఉన్న నిజాంసాగర్ ప్రాజెక్టును కాళేశ్వరం ద్వారా నిండుకుండలా మార్చారన్నారు. కాళేశ్వరాన్ని పండపెట్టి తెలంగాణను ఎండబెట్టి గోదావరి నీరును బనకచెర్లకు చేరేలా కాంగ్రెస్ కంకణం కట్టుకుందని ఆరోపించారు. కేసీఆర్‌ను అడ్డుతొలగించుకునే కుట్రలో భాగమే కాళేశ్వరం కమిషన్ అని జీవన్‌రెడ్డి మండిపడ్డారు. అనంతరం మాజీ ఎమ్మెల్యేలు బిగాల గణేష్‌గుప్త, బాజిరెడ్డి గోవర్ధన్‌లు మాట్లాడుతూ రెండు జాతీయ పార్టీలు కలిసి ప్రాంతీయ పార్టీ, కేసీఆర్ కుటుంబం మీద దాడి చేస్తున్నాయని అన్నారు. కాంగ్రెస్, బీజేపీలు కలిసి కుట్రలకు పాల్పడుతున్నాయని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుతోనే తెలంగాణ పచ్చని వాతావరణం సంతరించుకుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీ చైర్మన్ దాదన్నగారి విఠల్, మాజీ జడ్పీటీసీ బాజిరెడ్డి జగన్, రాజేశ్వర్‌రెడ్డి, సుజిత్‌సింగ్ ఠాకూర్, సూదం రవిచందర్, నవీద్ ఎక్బాల్, శంకర్, మచ్చర్ల సాగర్, బాలగంగాధర్, బందం రవితేజ, రోహిత్, రాజేందర్, తదితరులు పాల్గొన్నారు.

ఆపరేటర్లకు పనిభారాన్ని తగ్గించాలి

● సీఐటీయూ జిల్లా కార్యదర్శి నూర్జహాన్

సుభాష్‌నగర్, ఆగస్టు 5 (ఆంధ్రజ్యోతి): విద్యుత్ శాఖలో పనిచేస్తున్న సబ్ స్టేషన్ ఆపరేటర్లకు పనిభారాన్ని తగ్గించాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి నూర్జహాన్ కోరారు. జిల్లా కేంద్రంలోని విద్యుత్ ప్రగతిభవన్‌లో ఎస్ఈ రవీందర్‌కు, డీఈ రమేష్‌లకు మంగళవారం వినతిపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా నూర్జహాన్ మాట్లాడుతూ డిచ్‌పల్లి డివిజన్‌లో పనిచేస్తున్న సబ్‌స్టేషన్ ఆపరేటర్లు అధిక పనిభారంతో పనిచేస్తున్నారని నలుగురు చేయాల్సిన పనిని ఇద్దరే చేస్తున్నారని అన్నారు. సిరికొండ, జక్రాన్‌పల్లి, గడ్కోల్, ధర్పల్లి సబ్‌స్టేషన్ల పరిధిలో అధిక పనిభారంతో విధులు నిర్వహిస్తున్నారని అన్నారు. ఆర్టిజన్‌లకు ఇచ్చిన స్టాండింగ్ ఆర్డర్ ప్రకారం ఎక్కువ పనిదినాలు పనిచేస్తే అధిక వేతనాన్ని చెల్లించాలన్నారు. అధికారులు చెల్లించడం లేదని సబ్‌స్టేషన్‌లలో కనీస సౌకర్యాలు కూడా కల్పించడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో నరేష్, మురళిజాదవ్, రవి, మహేష్, ప్రభాకర్, నర్సింగ్, నరేష్, శ్రీనివాస్, సంతోష్, మనోహర్‌లు పాల్గొన్నారు.

తల్లిపాలే బిడ్డకు శ్రీరామరక్ష

● ఐసీడీఎస్ సూపర్‌వైజర్ బుజ్జి

ధర్పల్లి, ఆగస్టు 5 (ఆంధ్రజ్యోతి): తల్లి పాలే బిడ్డకు శ్రీరామ రక్ష అని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ బుజ్జి అన్నారు. మంగళవారం అంతర్జాతీయ తల్లిపాల వారోత్సవాల సందర్భంగా మండల కేంద్రంలో కార్యక్రమాన్ని నిర్వహించారు. తల్లిపాల ప్రాధాన్యత గురించి వివరించారు. రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రుల్లో ప్రసవించే తల్లులకు తల్లిపాల ప్రాముఖ్యత గురించి వివరించాలని అంగన్‌వాడి టీచర్లకు వివరించారు. తల్లిపాలను అందించే పద్ధతులను ఈ సందర్భంగా వివరించారు. బాలింతలకు, గర్భవతులకు తల్లిపాల ఆవశ్యకతను వివరించారు. తల్లిపాలే బిడ్డకు శ్రీరామరక్ష అన్నారు. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి సుశాంత్ రెడ్డి, సరిత, వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

అడ్మిషన్లకు దరఖాస్తుల ఆహ్వానం

సుభాష్‌నగర్, ఆగస్టు 5 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ ప్రభుత్వ ఉపాధి కల్పన శిక్షణ శాఖ, పారిశ్రామిక శిక్షణ కేంద్రాల్లో శిక్షణ పొందడానికి స్పాట్ అడ్మిషన్లు ఆగస్టు 6 నుంచి 28 వరకు నిర్వహిస్తున్నట్లు జిల్లా పారిశ్రామిక శిక్షణ సంస్థ జిల్లా కన్వీనర్ ప్రిన్సిపల్ యాదగిరి తెలిపారు. 14 సంవత్సరాల పైబడి అభ్యర్థులు అర్హులని వయస్సు పరిమితులు లేవని తెలిపారు. నిజామాబాద్ జిల్లాలోని ఐదు ప్రభుత్వ ఐటీఐలు, మూడు ప్రైవేటు ఐటీఐలలో వివిధ కోర్సులలో అభ్యర్థులు అడ్మిషన్లకు హాజరుకావాలన్నారు. అభ్యర్థులు ఈనెల 6 నుంచి 28 వరకు ఆన్‌లైన్‌లో రిజిస్టర్ చేసుకొని అన్ని ఒరిజినల్ సర్టిఫికెట్లను స్కాన్ చేసి అప్‌లోడ్ చేయాలని తెలిపారు. కొత్తగా రిజిస్ట్రేషన్ చేసుకున్న వారు మొదటి, రెండవ ఫేజ్‌లో రిజిస్టర్ చేసుకున్న వారు ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం 1గంట వరకు స్పాట్ అడ్మిషన్‌కు నేరుగా హాజరుకావాలన్నారు. దరఖాస్తులు చేసుకునే అభ్యర్థులు ఎస్సెస్సీ మెమో ప్రకారం ఆధార్ కార్డులో ఉండేలా చూసుకొని దరఖాస్తు చేయాలని అన్నారు. దరఖాస్తు చేసిన సమయంలో ఉపయోగించిన మొబైల్ నెంబర్, ఈమెయిల్ ఐటీఐ కోర్సు పూర్తయ్యే వరకు మార్చరాదన్నారు. మరిన్ని వివరాల కోసం 9500467091, 9948195654 నెంబర్లను సంప్రదించాలని తెలిపారు.

శిబుసోరేన్ అంత్యక్రియల్లో ప్రశాంత్‌రెడ్డి

నిజామాబాద్, ఆగస్టు 5 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి): జార్ఖండ్ మాజీ ముఖ్యమంత్రి శిబుసోరేన్ అంత్యక్రియల్లో బాల్కొండ ఎమ్మెల్యే, మాజీ మంత్రి ప్రశాంత్‌రెడ్డి పాల్గొన్నారు. కేసీఆర్ ఆదేశాల మేరకు జార్ఖండ్‌లోని రామ్‌గడ్ జిల్లా శిబుసోరేన్ సొంత గ్రామమైన నెమ్రాలో జరిగిన అంత్యక్రియల్లో ప్రశాంత్‌రెడ్డితో పాటు ఎమ్మెల్యే కోవలక్ష్మి పాల్గొన్నారు. జార్ఖండ్ సీఎం హేమంత్ సోరన్‌ను కలిసి బీఆర్ఎస్ పార్టీ కేసీఆర్ తరపున సంతాపం తెలియజేశారు. శిబుసోరేన్ పార్థివదేహానికి నివాళులర్పించారు. అదే విధంగా జార్ఖండ్ వెళ్లే మార్గంలో కాళేశ్వరంపై హరీష్‌రావు ఇస్తున్న పవర్‌పాయింట్ ప్రజెంటేషన్‌ను మొబైల్ ద్వారా ప్రశాంత్‌రెడ్డి వీక్షించారు. నిజామాబాద్ పార్టీ కార్యాలయంలో జరిగిన ప్రజెంటేషన్ చూస్తున్న కార్యకర్తలతో ఆయన మాట్లాడారు.

అకౌంటెంట్ పోస్టుల దరఖాస్తు వివరాల వెల్లడి

సుభాష్‌నగర్, ఆగస్టు 5 (ఆంధ్రజ్యోతి): జిల్లాలోని కేజీబీవీలు ఖాళీగా ఉన్న అకౌంటెంట్ పోస్టులకు దరఖాస్తు దారుల వివరాలను బుధవారం వెల్లడించనున్నట్లు డీఈవో అశోక్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. దరఖాస్తులను పరిశీలించి నోటీసుబోర్డుపై ప్రదర్శించనున్నట్లు తెలిపారు. ఈ వివరాలలో ఏవైనా సందేహాలు ఉంటే లిఖిత పూర్వకంగా తగిన రుజువులతో 7వ తేదీ 3గంటలలోపు సమర్పించాలని తెలిపారు.

డీఈవోను కలిసిన నూతన కార్యవర్గం

సుభాష్‌నగర్, ఆగస్టు 5 (ఆంధ్రజ్యోతి): నూతనంగా ఎన్నికైన పీఆర్‌టీయూ తెలంగాణ కార్యవర్గం సభ్యులు డీఈవో అశోక్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. జిల్లా కేంద్రంలోని డీఈవో కార్యాలయంలో నూతన అధ్యక్ష, కార్యదర్శులు కనకపురం రవీందర్, నీరగొండ బుచ్చన్నలు కలిసి పుష్పగుచ్ఛం ఇచ్చి ఘనంగా సన్మానించారు. ఉపాధ్యాయ సమస్యలను పరిష్కరించాలని డీఈవోను కోరారు. డీఈవోను కలిసిన వారిలో రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు పొట్లూరి నాగేశ్వర్‌రావు పాల్గొన్నారు.

జావెలింగ్ త్రో పోటీలో వెండి పతకం

సుభాష్‌నగర్, ఆగస్టు 5 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రస్థాయి జావెలింగ్ త్రోలో జిల్లాకు చెందిన క్రీడాకారుడు శివరాజ్‌కుమార్ వెండి పతకాన్ని సాధించాడు. హన్మకొండలో జరిగిన రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలలో డొంకేశ్వర్ మండలం నూత్‌పల్లి గ్రామానికి చెందిన మంగ్లారం శివరాజ్‌కుమార్ వెండి పతకాన్ని సాధించాడు. అండర్-18 విభాగంలో పాల్గొన్న శివరాజ్ కుమార్ తృటిలో బంగారు పతకాన్ని కోల్పోయాడు. వెండి పతకం సాధించడం పట్ల అథ్లెటిక్స్ అసోసియేషన్ కార్యదర్శి రాజాగౌడ్ తల్లిదండ్రులు సుధాకర్ హర్షం వ్యక్తం చేశారు.

ఆరోగ్య పరిరక్షణలో ఔషధ మొక్కలు

▸ జిల్లా ఆయుష్ విభాగం

▸ ఇన్‌చార్జి డాక్టర్ గంగాదాస్

సుభాష్‌నగర్, ఆగస్టు 5 (ఆంధ్రజ్యోతి): ఆరోగ్య పరిరక్షణలో ఔషధ మొక్కలు ప్రాధాన్యం ఇస్తాయని జిల్లా ఆయుష్ విభాగం ఇన్‌చార్జి డాక్టర్ జె.గంగాదాస్ తెలిపారు. జిల్లా కేంద్రంలోని అర్సపల్లిలో పట్టణ ఆరోగ్య కేంద్రంలో మంగళవారం ఆశాకార్యకర్తలకు ఆయుష్ శాఖ ఆధ్వర్యంలో ఆరోగ్య అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆరోగ్య పరిరక్షణలో మన చుట్టూ ఉన్న ఔషధ మొక్కల ప్రాధాన్యతను వివరించారు. జీవనశైలిలో మార్పులు దినచర్య, ఋతుచర్యలో ఆయుష్ వైద్యంతో ఎలాంటి సైడ్ ఎఫెక్ట్ ఉండవని తెలిపారు. అన్ని దీర్ఘకాలిక వ్యాధులకు మంచి ఫలితాలు ఉంటాయని తెలిపారు. అనంతరం యోగా వైద్యుడు డాక్టర్ తిరుపతి మాట్లాడుతూ ప్రకృతి వైద్యంపై డైట్, న్యూట్రీషియన్, నిత్య యోగ సాధన ద్వారా ఆరోగ్య వంతులుగా ఉంటారని తెలిపారు. యోగా శిక్షకులు ఆశా కార్యకర్తలకు యోగాసనాలు వేయించి గర్భిణీ స్త్రీలకు నార్మల్ డెలవరి కొరకు చేసే ఆసనాలను చూపించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ అజ్మత్ ఉన్నీసా, ఆయుష్ విభాగం ఫార్మసిస్ట్ పురుషోత్తం, ఉమాప్రసాద్, హెచ్ఈవో గిరిధర్, రాణి, వెంకటేష్, ఏఎన్ఎంలు, ఆరోగ్య సిబ్బంది, పారామెడికల్ సిబ్బంది రమేష్, బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.



అవగాహన సదస్సులో మాట్లాడుతున్న డాక్టర్ గంగాదాస్


కిట్స్ అందజేస్తున్న ప్రతినిధులు

టీబీ న్యూట్రీషియన్ కిట్స్ అందజేత

సుభాష్‌నగర్, ఆగస్టు 5 (ఆంధ్రజ్యోతి): టీబీ రోగుల కోసం న్యూట్రీషియన్ కిట్స్‌ను పెట్రోలియం డీలర్స్ అసోసియేషన్ సభ్యులు కలెక్టర్ వినయ్‌కృష్ణారెడ్డికి అందజేశారు. జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ కార్యాలయంలో కలెక్టర్‌ను కలిసి సుమారు లక్షా 50వేల విలువగల 150 కిట్స్‌ను అందజేశారు. టీబీ రోగులకు పౌష్టికాహారం అందించాలన్న ఉద్దేశ్యంతో ఈ కిట్‌లను అందజేసినట్లు అసోసియేషన్ ప్రతినిధులు తెలిపారు. కిట్‌లను అందజేసిన వారిలో డీలర్స్ అసోసియేషన్ సలహాదారుడు దినేష్‌రెడ్డి, అధ్యక్షుడు ప్రతాప్‌గుప్త, ట్రెజరర్ విజయ్‌కుమార్‌స్వామి, వినోద్‌గుప్త, డాక్టర్ శ్రీకాంత్‌రెడ్డి, నర్సాగౌడ్, వినోద్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

'సేవా కార్యక్రమాలతో ముందుకు వెళ్లాలి'

నిజామాబాద్ కల్చరల్, ఆగస్టు 5 (ఆంధ్రజ్యోతి): ఇందూరు యువత స్వచ్ఛంద సేవా సంస్థ మరిన్ని సేవా కార్యక్రమాలతో ముందుకు వెళ్తుందని అధ్యక్షుడు సాయిబాబు అన్నారు. మంగళవారం నగరంలోని సంస్థ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇప్పుడు చేస్తున్న సేవా కార్యక్రమాలతో పాటు మరిన్ని సేవా కార్యక్రమాలు రూపొందించి త్వరలోనే ప్రణాళికతో ముందుకు సాగుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో బాలకిషన్, జయదేవ్ వ్యాస్, సుజాత, సూర్యరాజ్, శ్రీనివాస్, గంగాధర్, సుజాతరెడ్డి, సంతోష్‌రెడ్డి, పుష్పవతి, తదితరులు పాల్గొన్నారు.

సాగునీటిని విడుదల చేయాలి

నిజామాబాద్ కల్చరల్, ఆగస్టు 5 (ఆంధ్రజ్యోతి): అలీసాగర్, గుత్ప ఎత్తిపోతల ద్వారా నీటిని విడుదల చేయాలని కలెక్టర్ వినయ్‌కృష్ణారెడ్డిని అఖిల భారత రైతు కూలీ సంఘం వినతిపత్రం అందజేసింది. మంగళవారం కలెక్టర్ కార్యాలయంలో ఏఐకేఎంఎస్ జిల్లా కమిటీ అధ్యక్షుడు వేల్పూర్ భూమయ్య నాయకత్వంలో కలెక్టర్‌ను కలుసుకొని నీటిని విడుదల చేయాలని కోరింది. నాట్లు వేసిన తర్వాత వర్షాలు సరిగ్గా పడక రైతులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారని పంటలను రక్షించడానికి గుత్ప, అలీసాగర్ ద్వారా నీటిని అందించి పంటలను కాపాడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో దేశెట్టి సాయిరెడ్డి, ఎర్రన్న, సాయిలు, గంగాధర్, సాయి పాల్గొన్నారు.

జడ్పీ పాఠశాల పరిశీలన

డిచ్‌పల్లి, ఆగస్టు 5 (ఆంధ్రజ్యోతి): జిల్లా పరిషత్ పాఠశాలను అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ పరిశీలించారు. తరగతి గదుల్లోకి వెళ్లి విద్యార్థులతో మాట్లాడారు. విద్యార్థులు కంప్యూటర్ ల్యాబ్‌లను సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. అలాగే తహసీల్దార్ కార్యాలయాన్ని అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ సందర్శించారు. భూభారతి దరఖాస్తులను పరిష్కరించాలని అధికారులకు సూచించారు.

దోమల ద్వారా వ్యాధులు

డిచ్‌పల్లి ఆగస్టు 5 (ఆంధ్రజ్యోతి): డిచ్‌పల్లిలోని ఆస్పత్రిలో మంగళవారం జిల్లా మలేరియా అధికారి డాక్టర్ తుకారాం రాథోడ్ ఆశా కార్యకర్తలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దోమల వల్ల మలేరియా, చికెన్‌గున్యా, డెంగీ, ఫైలేరియా, మెదడు వాపు వంటి వ్యాధులు వచ్చే అవకాశం ఉంటుంది అని ఆయన తెలిపారు. గ్రామీణ ప్రజలు ఇళ్ల వద్ద నీరు నిల్వ ఉంచుకోకుండ ఆశా కార్యకర్తలు అవగాహన కలిగించాలన్నారు. తల్లిపాల వారోత్సవాలపై అవగాహన కలిగించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్య అధికారులు డాక్టర్ క్రిష్టిన, డాక్టర్ అశ్విని, ఆరోగ్య విస్తీర్ణ అధికారి శంకర్, వైద్య సిబ్బంది దేవపాల ఆశాకర్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



గొడవ పడుతున్న గిరిజనులు, ఫారెస్టు అధికారులు

ఫారెస్టు అధికారులు గిరిజనుల మధ్య ఘర్షణ

● బైరాపూర్‌లో ఉద్రిక్తత

మోపాల్, ఆగస్టు 5 (ఆంధ్రజ్యోతి): మోపాల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని బైరాపూర్ గ్రామంలో ఫారెస్టు అధికారులు, గిరిజనుల మధ్య మంగళవారం ఘర్షణ చోటు చేసుకుంది. బైరాపూర్ అటవీప్రాంతంలో బైరాపూర్ గ్రామానికి చెందిన ప్రకాష్ భూమిని ఆక్రమించుకొని పంటను పండిస్తున్నాడన్న సమాచారం మేరకు ఫారెస్టు అధికారులు మంగళవారం సాగు చేస్తున్న ప్రాంతాన్ని పరిశీలించారు. ఇప్పటికే ఫారెస్టు అధికారులు ఫారెస్టు భూమిని సాగు చేయవద్దని నోటీసులు కూడా అందజేసినట్లు అధికారులు తెలిపారు. సాగు చేయడంతో మంగళవారం మొక్కజొన్న వేసిన ప్రాంతంలో గడ్డి మందు చల్లడానికి ఫారెస్టు అధికారులు యత్నించారు. దీంతో ప్రకాష్ అక్కడే ఉన్న గడ్డిమందు గల బాటిల్‌ను తీసుకొని తాగే ప్రయత్నం చేశాడు. దీంతో అక్కడ ఉన్నవారు ఆసుపత్రికి తరలించారు. విషయం తెలుసుకున్న గ్రామస్తులు సంఘటన స్థలానికి చేరుకొని ఫారెస్టు అధికారులతో గొడవకు దిగారు. మోపాల్ ఎస్సై సుశ్మిత తన సిబ్బందితో అక్కడికి చేరుకొని గొడవను సర్దుమనిగించారు. ఫారెస్టు సౌత్ రేంజ్ అధికారి రాధిక ప్రకాష్‌పై ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

ఇందల్వాయి, ఆగస్టు 5 (ఆంధ్రజ్యోతి): మండలంలోని గన్నారం గ్రామానికి చెందిన దోమకొండ లక్ష్మి అనారోగ్యంతో మృతి చెందింది. మృతి చెందిన విషయం తెలుసుకున్న మాజీ ఎంపీపీ ఇమ్మడి గోపి బాధిత కుటుంబాన్ని పరామర్శించి అంత్యక్రియల ఖర్చుల నిమిత్తం 10వేల రూపాయలను బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో బద్దం రెడ్డి, గాండ్ల బైరయ్య, సాయిలు, గూండ్ల నవీన్, ప్రశాంత్, మహేష్, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

కళాశాల ల్యాబ్‌కు ఫర్నిచర్ అందజేత

సుభాష్‌నగర్, ఆగస్టు 5 (ఆంధ్రజ్యోతి): గిరిరాజ్ ప్రభుత్వ కళాశాల కంప్యూటర్ ల్యాబ్‌కు 25 కుర్చీలను ఎగ్జిబిషన్ సొసైటీ సభ్యులు అందజేశారు. జిల్లా కేంద్రంలోని కళాశాల ల్యాబ్‌లో మంగళవారం కుర్చీలను అందజేశారు. ఈ సందర్భంగా ఎగ్జిబిషన్ సొసైటీ సభ్యులు మాట్లాడుతూ కళాశాల అభివృద్ధికి సహకారం అందించాలనే ప్రయత్నంలో కుర్చీలను అందజేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పి.రామ్మోహన్‌రెడ్డి, ఎగ్జిబిషన్ సొసైటీ సభ్యులు బంటు రాజేశ్వర్, వైస్ ప్రిన్సిపల్ గంగరత్నం, పూర్వవిద్యార్థుల సంఘం సమన్వయకర్త దండు స్వామి, కంప్యూటర్ శాఖ అధిపతి కిరణ్‌కుమార్‌గౌడ్, వివేకానంద, రాజేష్, రాంకిషన్, విజయ్‌భాస్కర్, రామస్వామి తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ విశ్వవిద్యాలయంలో రెండో రోజు తీజ్ వేడుకలు

డిచ్‌పల్లి ఆగస్టు5 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ విశ్వ విద్యాలయంలో మంగళవారం రెండో రోజు బంజారా విద్యార్థిలు ప్రొఫెసర్లు బంజారల సంస్కృతి సంప్రదాయాలను గోధుమ బుట్టలతో బతుకమ్మను తయారు చేసి తీజ్ వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ప్రొఫెసర్ కిరణ్ రాథోడ్ గిరిజన శక్తి నాయకులు శ్రీను రాథోడ్ నాయకులు సాగర్ నాయక్, పృథ్వీ రాజ్, రాము, రాజు, సంతోష్, మోహన్, సచిన్, సంజయ్ బాలికలు అశ్విని,సంధ్య, అనిత తదితరులు పాల్గొన్నారు.


కుర్నాపల్లిలో ఆరోగ్య కేంద్ర సిబ్బందితో మాట్లాడుతున్న కలెక్టర్

విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు

▸ ఫ్రైడే-డ్రైడేను పక్కాగా అమలు చేయాలి

▸ కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి

ఎడపల్లి, ఆగస్టు 5(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ ఉద్యోగులు విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి హెచ్చరించారు. మంగళవారం మండలంలోని కుర్నాపల్లిలో కలెక్టర్ ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా గ్రామంలోని పల్లె దవాఖానాను పరిశీలించిన ఆయన గ్రామంలో నిర్వహణ తీరును, సిబ్బంది హాజరు, అవుట్ పేషెంట్ల రిజిష్టర్‌ను పరిశీలించారు. టీబీ ముక్త్ భారత్ అభియాన్ అమలుతోపాటు సీజనల్ వ్యాధుల నియంత్రణ పట్ల చేపడుతున్న చర్యల గురించి ఆరా తీశారు. గ్రామంలో ఇతర ప్రాంతం నుంచి వచ్చిన ఓ వ్యక్తికి డెంగీ వచ్చిందని ఆరోగ్య కార్యకర్త శైలజ కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. దీంతో దోమల నియంత్రణకు చేపడుతున్న చర్యల గురించి కలెక్టర్ ఆరా తీశారు. గ్రామాల్లో స్ప్రే, ఫాగింగ్ చేయడం లేదని వెల్లడి కాడవడంతో పంచాయతీ కార్యదర్శి సురేష్‌పై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. నెలన్నర రోజులుగా పదేపదే చెబుతున్నప్పటికీ ఇంతవరకు ఎందకు స్ప్రే చేయించలేదని నిలదీశారు. వెంటనే కలెక్టర్ ఫోన్‌లో జిల్లా పంచాయతీ అధికారితో మాట్లాడి మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలలో ఫాగింగ్ జరిగేలా పకడ్బందీ పర్యవేక్షణ జరపాలని ఆదేశించారు. ఒక్కో గ్రామం వారీగా పరిశీలన జరిపి నివేదికను సమర్పించాలని సూచించారు. ఫ్రైడే-డ్రైడేను పక్కాగా అమలు చేసేలా చూడాలని గ్రామ కార్యదర్శిని ఆదేశించారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు స్వయం సహాయక సంఘాల ద్వారా లక్ష రూపాయల వరకు రుణ సదుపాయం కల్పిస్తున్నామన్నారు. జిల్లాలో 30కోట్ల పైచిలుకు రుణ సదుపాయం అందించామని కలెక్టర్ తెలిపారు. ఇంటి నిర్మాణాలకు ముందుకు రాకపోతే అలాంటి వారి నుంచి రాతపూర్వకంగా లేఖలు తీసుకుని జాబితా నుంచి పేర్లను తొలగించాలన్నారు. వారి స్థానంలో అర్హత కలిగిన వారికి ఇళ్లను మంజూరు చేయాలన్నారు. ఇప్పటికే నిర్మాణం పూర్తయిన రెండు పడకల గదుల ఇళ్లను అర్హులైన వారికి కేటాయించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అనంతరం ఎరువుల గోదాంను తనిఖీ చేసి నిల్వలను పరిశీలించారు. కలెక్టర్ వెంట తహసీల్దార్ దత్తాత్రి, ఎంపీవో మన్మోహన్ శాస్త్రీ, ఏవో సిద్ధి రామేశ్వర్, రైతులు ఉన్నారు.

ఓటరు జాబితా సిద్ధం

(5వ పేజీ తరువాయి)

పోలింగ్ పూర్తయిన తర్వాత బ్యాలెట్ బాక్సులను రెండోవిడత జరిగే గ్రామాలకు తరలించే ఎన్నికలు నిర్వహిస్తారు. బ్యాలెట్ పత్రాల ముద్రణ సైతం ఇదివరకే అధికారులు పూర్తి చేశారు. సర్పంచ్ ఎన్నికలకు సంబంధించి గులాబీ రంగు బ్యాలెట్ పత్రాలు 9లక్షల 21వేలు, వార్డు సభ్యులకు సంబంధించి తెలుపురంగు బ్యాలెట్ పత్రాలు 9లక్షల 20వేల మొత్తం 18లక్షల 41వేల బ్యాలెట్ పత్రాలు ఎన్నికల విభాగం స్ట్రాంగ్ రూంలో భద్రపరిచారు.

సిబ్బంది వివరాల సేకరణ..

పంచాయతీ ఎన్నికలకు సంబంధించి జిల్లాలో ఇప్పటికే రిటర్నింగ్, సహాయ రిటర్నింగ్ అధికారులు, సిబ్బందికి మొదటి విడత శిక్షణ నిర్వహించారు. కొంత మంది ఉద్యోగులు రిటైర్డ్ కాగా కొంత మంది ఉద్యోగులు వచ్చారు. దీంతో గతంలో రూపొందించిన జాబితాను సవరించి నూతన జాబితాను జిల్లా అధికారులు సిద్ధం చేస్తున్నారు. పంచాయతీ ఎన్నికల్లో పోలింగ్ రోజే ఓట్ల లెక్కింపు జరుగుతుంది కాబట్టి అందుకు అనుగుణంగా సిబ్బందిని వార్డుల వారీగా నియమించేందుకు అధికారులు జాబితాను సిద్ధం చేస్తున్నారు. ఇప్పటికే 8120 మంది సిబ్బంది జాబితాను సిద్ధం చేశారు. వీరిలో పీవోలు 3100, ఓపీవోలు 4000, స్టేజ్-1 ఆర్‌వోలు 209, ఏఆర్‌వోలు 209, స్టేజ్-2 ఆర్‌వోలు 602 మంది జాబితా సిద్ధం చేశారు. 200 మంది ఓటర్లు ఉండే పోలింగ్ కేంద్రానికి ఒక పీవోతో పాటు ఓపీవో, అంతకంటే ఎక్కువ మంది ఓటర్లు ఉంటే ఓపీవోలను అదనంగా నియమించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు.

లేబర్ కోడ్‌లను రద్దు చేయాలి

● ఐఎఫ్‌టీయూ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు

నిజామాబాద్ కల్చరల్, ఆగస్టు 5 (ఆంధ్రజ్యోతి): కార్మిక వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న కేంద్ర ప్రభుత్వం వెంటనే నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని ఐఎఫ్‌టీయూ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు భూమన్న, దాసులు డిమాండ్ చేశారు. నగరంలోని ఐఎఫ్‌టీయూ జిల్లా స్థాయి రాజకీయ శిక్షణ తరగతులను మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రంలో నరేంద్రమోదీ అధికారం చేపట్టిన తర్వాత ఉపాధి హామీ భద్రత యేటా 2కోట్ల కొలువులు, ప్రభుత్వ రంగ సంస్థ పరిరక్షణ వంటి హామీలు అమలు చేయలేకపోయిందని విమర్శించారు. కార్మిక వ్యతిరేక చట్టాలైన నాలుగు లేబర్ కోడ్‌లు రద్దు చేయాలని లేకపోతే కార్మికులతో కలిసి ఉద్యమం చేస్తామన్నారు. ఈ సమావేశంలో ఐఎఫ్‌టీయూ జిల్లా ఉపాధ్యక్షులు సూర్య, శివాజీ, మల్లికార్జున్, శివకుమార్, గంగాధర్, అబ్దుల్, పోశెట్టి, బాలయ్య, భారతి, రాజు, చిట్టెక్క, శ్యామ్, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

ఊర చెరువులో పడి ఒకరి మృతి

సిరికొండ, ఆగస్టు 5 (ఆంధ్రజ్యోతి): మండంలోని రావుట్ల ఊర చెరువులో పడి అదే గ్రామానికి చెందిన జాగర్ల నరహరి(43) మృతి చెందినట్లు ఎస్సై జాడి రామకృష్ణ తెలిపారు. నరహరి గ్రామానికి చెందిన పాడి బర్లను మేపడానికి ఈ నెల 3న ఊరచెరువు వైపు తీసుకెళ్లినట్లు తెలిపారు. ప్రమాదవశాత్తు నీటిలో మునిగి చనిపోయినట్లు ఎస్సై తెలిపారు. నరహరి గతంలో తెలంగాణ యూనివర్సిటీలో అటెండర్‌గా పనిచేసినట్లు స్థానికులు తెలిపారు. భార్య లహరి ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రామకృష్ణ తెలిపారు. నరహరికి ఇద్దరు పిల్లలు ఉన్నారని స్థానికులు తెలిపారు.

ప్రాథమిక పాఠశాలకు బెంచీల వితరణ

సిరికొండ, ఆగస్టు 5 (ఆంధ్రజ్యోతి): మండలంలోని న్యావనంది ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు చిట్టాపూర్‌కు చెందిన వ్యాపారి ఏనుగు దయానంద్‌రెడ్డి 20 డ్యూయల్ బెంచీలను బహూకరించారు. దయానంద్‌రెడ్డి ప్రతినిధులు గణేష్, పీడీ రాజ్‌కుమార్ మంగళవారం సాయంత్రం విద్యార్థులకు అందజేశారు. వీటి విలువ సుమారు రూ.75వేల వరకు ఉంటుందని పాఠశాల సలహాదారులు మామిడికింది మహిపాల్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో రాములు, ప్రధానోపాధ్యాయులు రాజేశ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

లెక్చరర్‌పై కఠిన చర్యలు తీసుకోవాలి

● కళాశాల ఎదుట విద్యార్థి సంఘ నాయకుల ఆందోళన

సుభాష్‌నగర్, ఆగస్టు 5 (ఆంధ్రజ్యోతి): కాలేజీ విద్యార్థినిపై అనుచితంగా ప్రవర్తించిన లెక్చరర్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని పలు విద్యార్థి సంఘాల నాయకులు ఓ ప్రైవేటు కళాశాల ముందు ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. లెక్చరర్ స్థాయిలో ఉండి చదువు చెప్పాల్సిన వ్యక్తులు విద్యార్థుల పట్ల లైంగిక వేధింపులకు గురిచేయడం సరికాదన్నారు. లెక్చరర్‌పై ఫోక్సో చట్టం కింద కేసు నమోదు చేసి ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలన్నారు. లెక్చరర్ల నుంచి విద్యార్థినిలకు రక్షణ లేకుండా పోతుందని అన్నారు. విద్యార్థులను ఇబ్బందులకు గురిచేస్తూ విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడితే ఊరుకోబోమన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి రఘురాం, ఏబీవీపీ ఇందూర్ విభాగ్ కన్వీనర్ కైరి శశిధర్, బాలకృష్ణ, సునీల్, ఆర్యన్ పాల్గొన్నారు.

చికెన్ ధరలు




రకం	లైవ్	విత్‌స్కిన్	స్కిన్‌లెస్
సుగుణ (కిలో)	రూ.220	రూ.270	రూ. 290
వెన్‌కాబ్(కిలో)	రూ.230	రూ.280	రూ. 300

బంగారం ధరలు



బిస్కెట్ (10 గ్రా.)	ఆర్నమెంట్(10 గ్రా.)	వెండి(10 గ్రా.)
రూ.1,00,900	రూ.93,100	రూ.1190

సినిమా గైడ్ నిజామాబాద్

పీవీఆర్ మల్టీప్లెక్స్.. వేణుమాల్

స్ర్కీన్-1 : మహావతార్ నరసింహ (10.10, 1.00)
: కింగ్డమ్ (4.15, 10.45)
: సైయ్యారా (హిందీ) (7.30)
స్ర్కీన్-2 : కింగ్డమ్ (10.40) : సర్ మేడమ్ (1.55)
: మహావతార్ నర్సింహ (4.50, 7.40, 10.30)
స్ర్కీన్-3 : సన్నాఫ్ సర్దార్-2 (హిందీ) (10.00, 4.30, 10.35)
: హరిహర వీరమల్లు (1.10)
: సర్ మేడమ్ (7.40)
స్ర్కీన్-4 : సైయ్యారా (హిందీ) (10.20, 4.30, 10.40)
: దడక్-2 (హిందీ) (1.30, 7.40)

ఉషాప్రసాద్ మల్టీప్లెక్స్..

స్ర్కీన్-1 : కింగ్డమ్ (1.30, 4.30, 7.30, 10.30)
స్ర్కీన్-2 : సర్ మేడమ్ (11.00)
: సన్నాఫ్ సర్దార్-2 (హిందీ) (1.40, 10.30)
: హరిహర వీరమల్లు (4.35)
: సయ్యారా (హిందీ) (7.30)
స్ర్కీన్-3 : మహావతార్ నరసింహ (11.00, 1.40, 4.30, 7.30, 10.30)

దేవి: మహావతార నరసింహ (3డి తెలుగు) (11.15, 2.15, 6.15, 9.15)
విజయ్ : హరిహర వీరమల్లు (11.15, 2.15, 6.15, 9.15)
నటరాజ్ : సర్ మేడమ్ (11.15, 2.15, 6.15, 9.15)
లలితామహల్: కింగ్డమ్ (11.15, 2.15, 6.15, 9.15)

- నిజామాబాద్ అర్బన్